## పేద ప్రజల సమస్యలు తీర్చడంతోనే సంతృప్తి

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
జగనన్న ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేద ప్రజల సమస్యలు తీర్చడంలోనే మరెక్కడా దొరకని అంతులేని సంతృప్తి కలుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 8వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ లక్ష్మి దేవి, డివిజన్ ఇంచార్జి లు బాల కృష్ణ రెడ్డి, రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో 3వ సచివాలయం పరిధిలోని శంకరాపురం స్కౌట్ హాల్ వీధి, యశోద నర్సింగ్ ఆసుపత్రి వీధి, గంజికుంటా కాలనీ ప్రాంతాల్లో 37 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 14 సెప్టెంబర్ 2022


## రైతే రాజు ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త
రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను రాజులను చేయాలనే తపనతో పనిచేస్తున్నారని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం నందు నియోజకవర్గంలోని రైతుల ఆధ్వర్యంలోను, ఎపిఎంఐపి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను రాజులు చేయాలనే మంచి ఉద్దేశ్యంతో రైతు డిపో ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలను అందజేస్తున్నారని, వారికి అవసరమైన ప్రతి విషయాన్ని రైతుభరోసా కేంద్రం ద్వారా తెలుసుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి పోలెంకోట రత్నమ్మ, ఉపసర్పంచ్ తోట శివసాయి, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి ఆసియా, వ్యవసాయా ధికారి జి.సుధాకర్, రైల్వేకోడూరుకు చెందిన సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, రామక్రిష్ణ, దార్ల చంద్రశేఖర్, సుధాకర్‌రాజు, రమణారెడ్డి, కొప్పల శంకరయ్య, రమేష్, నాగేంద్ర, రత్తయ్య, రవూఫ్ పాల్గొన్నారు.

# చెన్నంపల్లె సర్వే నెం.1779 లో ఒక్కరికే 30 పట్టాలు

### విఆర్‌ఏలను అడ్డం పెట్టుకొని పట్టాలు కొనుగోలు

### లక్షల్లో వ్యాపారం సాగించిన రియల్టర్లు : పట్టించుకోని అధికారులు



సర్వే నెం.1779 లో ఖాళీగా ఉన్న డికేటి పట్టాలు. పట్టాల కోసం పోటా పడుతూ రాళ్లు తోలిన దృశ్యం.

బద్వేలు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :
మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె పంచాయతీ సర్వే నెంబర్ 1779 లో ఒక్కరికే 30 పట్టాలు ఉన్న విషయం ప్రతి ఒక్కరికీ విధితమే. బద్వేలు మండలం లక్ష్మీపాళెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి విఆర్‌ఏల దగ్గర వేల రూపాయలకు కొని లక్షల రూపాయలకు అమ్మకాలు సాగించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా 1779 సర్వే నెంబరులో 1994 లో అట్లూరు మండలం మునక ప్రాంతానికి చెందిన వారికి పట్టాలు మంజూరు చేయగా తదనంతరం అట్లూరు మండలం వెంకటరామాపురం వద్ద పట్టాలు మంజూరు చేశారు. అనంతరం విఆర్‌ఏలకు 1779 లోనే క్రింది భాగంలో పట్టాలు మంజూరు చేసినప్పటికీ వాటిని అమ్మకాలు చేసిన తదనంతరం మళ్ళీ అదే సర్వే నెంబరులో నోబుల్ స్కూల్ గోడ ఆనుకొని పట్టాలు ఉన్నాయని విఆర్‌ఏలు కొద్ది రోజులు వాదించారు. ఈ వాదనలో విఆర్‌ఏల కంటే ముందు కొంత మందికి పట్టాలున్నట్లు తేలింది. తరువాత విఆర్‌ఏలు, పాత పట్టాదారుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. చివరకు విఆర్‌ఏలు ఒక రియల్టర్‌కు పట్టాలన్నీ కట్టబెట్టారు. ఆ రియల్టరు ఒక్కొక్క పట్టాను లక్షల రూపాయలకు అమ్ముకోవడానికి వ్యాపారం సాగించారు. అలా సాగించిన నేపథ్యంలో ఒక్కసారిగా ఆర్డీవో రావడంతో భూ ఆక్రమణలపై దృష్టిపెట్టడంతో క్రయ, విక్రయాలు నిలిచిపోయాయి. తరువాత వాటి గురించి పట్టించుకోకపోయినా ఆ రియల్టర్ ఆధీనంలో 30 పట్టాలు ఉన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. పోలీస్ స్టేషన్లు, రెవిన్యూ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రతి నిత్యం తిరుగుతూ సమాచారం సేకరిస్తూ కొంత మంది రెవిన్యూ అధికారుల మద్దతుతో అమ్మకాలు కొనసాగించారు.

**సర్వే నెంబర్ 1779 రికార్డు మాయం :**

సర్వే నెంబర్ 1779 కి సంబంధించిన రికార్డు పూర్తిగా మాయమైంది. వీటిలో దాదాపు 200 పట్టాలు పైగా ఉన్నప్పటికీ కొన్ని పట్టాలు మాత్రమే జెనైన్ కావడం, మరి కొన్ని పట్టాలు నకిలీ కావడంతో వాటిపైన అందరి కళ్లు పడింది. విఆర్‌ఏలకు పట్టాలు లేవని గతంలో అదే సర్వే నెంబరులో వేరే ప్రాంతంలో ఇవ్వడం జరిగిందని చెప్పిన అనంతరం అప్పటి తహసీల్దారు పదవీ విరమణ పొందాక వారి ఇంటి దగ్గరికి వెళ్ళి ఆర్ఐ, విఆర్వో సంతకాలు లేకుండానే నేరుగా రిటైర్డ్ అయిన తహసీల్దారు సంతకాలతో పట్టాలు సృష్టించారు. తరువాత వాటిని విఆర్‌ఏలు అమ్మకాలకు పెట్టడం జరిగింది. పూర్తిగా విఆర్‌ఏలకు పట్టాలు ఉండవని అప్పటి డిప్యూటీ తహసీల్దారు, నేడు గోపవరం తహసీల్దారు వారికి సరైన సూచనలు ఇచ్చినప్పటికీ వాటిని తుంగలో తొక్కి పట్టాలు తెచ్చుకోవడం జరిగింది. అవి రికార్డులో పొందుపరచకపోయినా వాటిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు సాగించారు. ఈ వ్యాపారంలో లక్ష్మీపాళెంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అన్ని పట్టాలను తక్కువ ధరకే కొనుగోలు చేశారు. వాటిని అధిక ధరలకు విక్రయాలు సాగించిన విషయం తెలిసిందే.

**రెండు పట్టాలుంటే చర్యలు.. 30 పట్టాలుంటే ఏమంటారు? :**

ఆర్డీవో నకిలీ పట్టాలపై ప్రత్యేక దృష్టి సారించాక నకిలీ పట్టాదారులు, నిజమైన పట్టాదారులు హడలెత్తారు. 2 పట్టాలు ఒక పేరుతో ఎలా వస్తాయి, డికేటీలు ఎలా కొనుగోలు చేస్తారని ఆర్డీవో రెవిన్యూ అధికారులతో ప్రత్యేక బృందాల ద్వారా బద్వేలు అంతా జల్లెడ పట్టి నియోజకవర్గంలో నకిలీ పట్టాదారులపై దృష్టిపెట్టారు. కానీ 30 పట్టాలు ఒక వ్యక్తి ఆధీనంలో ఉంటే అతనిపై ఇంత వరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎంతో మంది ప్రశ్నిస్తున్నారు. రాజకీయ అండ, కులం అండతో డికేటీలను తక్కువకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడమేగాక, ఒక్కరి వద్ద నుండే పదుల సంఖ్యలో పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. ఇదంతా రెవిన్యూ అధికారులకు తెలియడమేగాక, ఆ పరిధిలో పనిచేసే విఆర్వోలకు కూడా సమాచారం తెలిసినప్పటికీ గోప్యంగ ఉంచారు. కానీ ఇంత వరకూ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, డికేటి పట్టాలు కొనుగోలు చేసిన అనంతరం అక్కడ మరి కొంత మంది పట్టాదారులు ఉండడంతో ఇరువురి మధ్య అనేక గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి డికేటీ స్థలాలను కొనుగోలు చేసిన రియల్టర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగం పెంచండి

### పంచాయతీ రాజ్‌శాఖ ఇంజనీర్లకు ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగం పెంచాలని, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఇంజనీర్ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఇఇలు, డిఇలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్, డిజిటల్ లైబ్రరీ తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలు పురోగతిపై కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు, అన్ని రకాల సేవలు గ్రామాల్లో ప్రజలు ముందుకు తేవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గ్రామ సచివాలయాలు బిల్డింగ్ లు 415, రైతుభరోసా కేంద్రం బిల్డింగ్‌లు 402, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ బిల్డింగ్‌లు 323, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ 214, బిల్డింగ్‌లు, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలు 91 మంజూరు అయ్యాయన్నారు. ఇందులో గ్రామ సచివాలయాలు బిల్డింగ్ లు ఇంకా ప్రారంభం కానివి 5, బిలో బేస్మెంట్ లెవెల్ 6, బేస్మెంట్ లెవెల్ 21 ఉన్నాయన్నారు. ఆర్‌బికేలు బిలో బేస్మెంట్ లెవెల్ 7, బేస్మెంట్ లెవెల్ 52 ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఇంకా ప్రారంభం కానివి 14, బిలో బేస్మెంట్ లెవెల్ 18, బేస్మెంట్ లెవెల్ 67 ఉన్నాయన్నారు. బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ బిలో బేస్మెంట్ లెవెల్ 9, బేస్మెంట్ లెవెల్ 17, రూఫ్ లెవెల్ 5 ఉన్నాయిన్నారు. వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలు ఇంకా ప్రారంభం కానివి 19, బిలో బేస్మెంట్ లెవెల్ 13, బేస్మెంట్ లెవెల్ 4 ఉన్నాయిన్నారు. మిగిలిన భవనాలు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఇంకా ప్రారంభం కాని పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాలు 95 ఫినిషింగ్ దశలో ఉన్నయిని, ఆ భవనాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మిగిలిన ప్రాధాన్యత క్రమంలో నిర్మించ తలపెట్టి ఫినిషింగ్ దశలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాల అధికారులతో జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ సురేషకుమార్, ఈఈలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అక్రమ కట్టడాలు ఆపి గోశాల నిర్మాణానికి సహకరించండి



రామాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
నాలుగు గ్రామాల పొలిమేర సరిహద్దులు ఉండే ఓం శ్రీ అభయాస్త్రా ఆంజనేయ స్వామి. సన్నిధిలో కంబారాయుని గుట్టపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీమహావిష్ణువు పాదాల చెంత అనుముతి లేకుండా మందిరాల పేరుతో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ఆపి ఇటీవలే అధిక సంఖ్యలో డబ్బు ఖర్చుపెట్టి తయారు చేసి స్థలం ఏర్పాటుచేసిన అతి పెద్ద గోశాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలతో నిర్మాణానికి కృషి చేయాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పటి నుంచి భూకబ్జాదారులు ఖాళీ స్థలం ఉన్న ప్రదేశాలను ఆశ్రమ కేంద్రాలగా ఏర్పరచుకొని ప్రభుత్వ భూ దందా చేస్తున్నారనే వదంతులు అధికంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని గోశాల నిర్మాణానికి కావలసిన స్థలం ఉండడంతో కమిటీలుగా ఏర్పడి కృషి చేసి అనుమతి కోసం అధికారులకు (మిగతా IIవ పేజీలో)

## తప్పు చేయాల్సి వస్తే ఉరి వేసుకొని చస్తా

### ఇసుక మాఫియా, భూకబ్జాలు ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

### సోషల్ మీడియా కథనాలపై ఎస్‌పికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

### బోయనపల్లె, తాళ్లపాకలో ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి

### త్వరలో డిజిపిని కలిసి ఫిర్యాదు చేస్తా : ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త
రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని, సంపాదించుకొనేందుకు రాలేదని, తప్పు చేయనని, చేయాల్సి వస్తే ఉరి వేసుకొని చస్తానేగాని తప్పు చేయనని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. తనకు ఇసుక మాఫీయాతో, భూకబ్జాలతో సంబంధం ఉందని సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలను నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొన్ని అసాంఘిక శక్తులు ప్రతిపక్షపార్టీల నేతలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని తప్పుడు కథనాలపై ఇప్పటికే కడప, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలకు ఫిర్యాదు చేశానని, పట్టించుకొన్నట్లు కనిపించలేదన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అందుకే మరోసారి ఎస్‌పికి ఫిర్యాదు చేసిన అనంతరం డిజిపిని (మిగతా IIవ పేజీలో)

## ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కోనేందుకు సింసిద్ధం

### నేడు జిల్లాలో హెచ్‌పిసిఎల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్ ఎక్సర్‌సైజ్

### కలెక్టర్ విజయ్ రామరాజు




కడప, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
సమాజానికి హాని కలిగే అవకాశాలున్న పలు ఉత్పాదకాల సంస్థలు, పరిశ్రమలలో ఎలాంటి ఊహించని విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు పోలీసు, ఫైర్, ఎన్.డి.ఆర్.ఎఫ్. భద్రతా సిబ్బందితో జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా, అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. మంగళవారం ఎన్.డి.ఆర్.ఎఫ్. అసిస్టెంట్ కమాండెంట్ దీపక్ కుమార్, జిల్లా విపత్తుల నిర్వహణ శాఖ, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ జి. వి.ఎస్. రాంప్రకాశ్, ఏ.ఆర్. డిఎస్పీ రమణయ్యలు కలెక్టర్ వి.విజయ్ రామరాజును ఆయన ఛాంబర్‌లో కలిశారు. జిల్లాలో విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను, మాక్ ఎక్స్‌పర్ మెంట్ ద్వారా ప్రజలకు, ఆయా ఉత్పాదక సంస్థలు, ఫ్యాక్టరీల్లో సిబ్బందికి అవగాహన కల్పించేందు చేపట్టవలసిన చర్యలపై ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు. కలెక్టరేట్ వి.సి. హాలులో ఓఎస్డీ ఎస్.రఘునాథ్, డిఆర్వో గంగాధర గౌడ్ అధ్యక్షతన జిల్లాలో ఎన్.డి.ఆర్.ఎఫ్. మాక్ ఎక్సర్ సైజ్ ఎప్పుడు, ఎక్కడ నిర్వహించాలనే అంశంపై సంబందిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓఎస్డీ రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు జాతీయ విపత్తుల నిర్వహణ టీమ్ అన్ని జిల్లాల్లో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా.. మన జిల్లాలో కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ (సి.బి.ఆర్.ఎన్.) ఉత్పాదక ప్రాంతాల్లో హానికర ప్రభావిత అవకాశాలను గుర్తించేందుకు సంబందిత శాఖల అధికారులు, ఫ్యాక్టరీల నిర్వహకులు, సంబందిత ప్రాంతాలతో భాగస్వామ్యం కలిగిన, మెషినరీ, జిల్లా అతరిటీస్, స్థానిక సంస్థలు, సామాజిక స్వచ్ఛంద కార్యకర్తలు, సి.ఐ.పి.ఎఫ్., ఇతర భాగస్వాములతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో హానికర పదార్థాలు, విష వాయువులు, రేడియేషన్ విడుదలకు అవకాశాలు ఉన్న నివిధ రకాల పరిశ్రమల్లో.. విపత్కరమైన ప్రమాదాలు ఎదురైతే ఎలా ఎదుర్కోవాలి అనే.అంశంపై.. ఎన్.డి.ఆర్.ఎఫ్. మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించే అవకాశాలు, అనుకూలతలను చర్చించడం జరిగిందన్నారు. డిఆర్వో గంగాధర గౌడ్ మాట్లాడుతూ.. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.పి.సి ఎల్.) ప్లాంటు ఆవరణలో ఎన్.డి.ఆర్.ఎఫ్. మాక్ ఎక్సర్ సైజ్ ను ఈ నెల 14 (బుధవారం)న నిర్వహించేందుకు నిర్ణయించడమైనదన్నారు. అందుకోసం మంగళవారం సాయంత్రం ఎన్.డి.ఆర్.ఎఫ్. టీమ్ అక్కడకు వెళ్లి దృష్యంతర పరిశీలన చేపట్టిందన్నారు. బుధవారం చేపట్టే మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమంలో.. స్థానిక ప్రజలు, సంబందిత శాఖల జిల్లా అధికారులు, సామాజిక సేవా కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రతినిధులు తదితరులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. అంతేకాకుండా.. విపత్తుల నిర్వహణ చర్యలపై అవగాహన పెంచుకుని.. అనుకోని పరిస్థితుల్లో కలిగే ప్రమాదాలను అరికట్టడంలో తమవంతు సామాజిక బాధ్యతను స్వీకరించాలని ఓఎస్డీ రఘునాథ్ తెలియజేసారు. ఈ సమావేశంలో.. ఎన్.డి.ఆర్.ఎఫ్. అసిస్టెంట్ కమాండెంట్ దీపక్ కుమార్, జిల్లా విపత్తుల నిర్వహణ శాఖ, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ జి. వి.ఎస్. రాంప్రకాశ్, ఏ.ఆర్. డిఎస్పీ రమణయ్య, ఏపీ ఐఐసి జెడ్.ఎం. శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం జయలక్ష్మి, ఐపీవో శైలజ, విద్యుత్ శాఖ ఎస్.ఈ. మునిశంకరయ్య, డిఎహెచ్ఓ డా. నాగరాజు, పలు ఇండస్ట్రీల యాజమాన్యాలు, నిర్వాహకులు, భాగస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇది విద్యుత్తు శాఖ కార్యాలయమా.. నవ్విపోదురు గాక..



విద్యుత్తు శాఖ కార్యాలయం..

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్తు శాఖ కార్యాలయం దుస్థితి దయనీయంగా ఉంది. దశాబ్దాలుగా తంబళ్లపల్లె కేంద్రంలో విద్యుత్తు శాఖ కార్యాలయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు కో కొల్లలు. గతంలో క్రాస్ రోడ్డులో ఓ అద్దె భవనంలో విద్యుత్తు శాఖ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేసి కొన్నాల్లు కాలం గడిపారు. అనంతరం వచ్చిన అధికారులు కనీసం తాము కూర్చోవడానికి కార్యాలయం లేకుండా కాలం గడిపేశారు. అనంతరం వచ్చిన ఓ ఏఈ సుమారు 7 దశాబ్దాల క్రితం నిర్మించిన పురాతన జడ్పీ హైస్కూల్ భవనంలో కార్యాలయం ఏర్పాటు చేసుకొని నేటికీ అక్కడే పని చేస్తున్నారు. ఆ భవనం చినుకు పడితే చిత్తడే ఎప్పుడు కూలుతుందో తెలియదు. అలాంటి ఓ గదిలో బిల్ కలెక్టర్ విద్యుత్తు వాడకం దారుల వద్ద బిల్లులు వసూలు చేస్తూ ఉన్నారు. ఇక ఏఈ కనీసం ఆరడుగుల పొడవు లేని గదిలో ఆయనతో పాటు సబ్ ఇంజనీర్, కంప్యూటర్ సిస్టం, విలువైన రికార్డులు అందులోనే సర్దుకొని కాలం వెల్లదీస్తున్నారు. భారీ వర్షాలు వస్తే వారికి రికార్డులు కంప్యూటర్ తడవకుండా ఉండడానికి టార్పాలిన్ పట్ట మాత్రమే ఖర్చువుతోంది. మండల పరిధిలో ఐదు సబ్ స్టేషన్‌లో 30 మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఎప్పుడైనా స్థానిక అధికారులు లేదా ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించుకోవడానికి సౌకర్యం లేని దుస్థితి ఏర్పడింది. నియోజకవర్గ కేంద్రానికి పలువురు ఉన్నతాధికారులు వచ్చి పోతున్నా ఈ సమస్యపై పట్టించుకున్న పాపానపోలేదు. విద్యుత్తు శాఖ కార్యాలయ దుస్థితిపై సంబంధిత ఏఈ మదన్‌మోహన్‌రెడ్డిని వివరణ కోరగా ఆయన నుంచి నో కామెంట్ సమాధానం వచ్చింది. ఎమ్మెల్యే సారధ్యంలో అన్ని శాఖలు శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే విద్యుత్తు శాఖ నిర్వీర్యం కావడం విచారకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో వేచి చూద్దాం.

## చట్టం అంటే భయంలేని గుట్కా వ్యాపారులు..!

### లక్షలు గడిస్తున్న గుట్కా వ్యాపారుల్లో మార్పు తీసుకురాని పోలీసు చర్యలు



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
పోరుమామిళ్ల పట్టణంలో ఏదైనా పని మీద బయట తిరిగితే ప్రతి ఒక్కరికి రోజు ఇలాంటి అనుభవం ఎక్కడో ఒకచోట ఎదురవుతుంది ఎందుకంటే జిల్లాలో ఎక్కడా లేనంత విచ్చలవిడిగా బహిరంగంగా గుట్కా వ్యాపారం అని కొందరు నిర్వహిస్తున్నారు. సినిమా పక్కిల్లో ఈ ముఠా గుట్కా రవాణా అమ్మకం పనితీరులో ఆరితేరారు. వారికి ఒక గ్యాంగ్ లీడర్ కూడా ఉన్నారనేది అక్షర సత్యం వీళ్ళ నేరచరిత్ర పోలీసులకు తెలిసిన ఏమి చేయలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో పోరుమామిళ్ల పరిధిలో పోలీసులు అన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్న బెయిల్ పై బయటకు వచ్చి తిరిగి అదే వ్యాపారంలో మునిగి తేలడం నిత్యకృత్యంగా మారింది. గుట్కా ప్యాకెట్లపై నిషేధం ఉన్న పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో పోలీసులు అధికారుల తనిఖీలు జరుగుతూ పట్టుబడుతున్న గుట్కా వ్యాపారని మాత్రం వదలడం లేదు గుట్కా ప్యాకెట్లను అమ్మేవారు లక్షల ఆర్జించడమే ధ్యేయంగా పెట్టుకొని యువత కార్మికుల వ్యసనాలే తమ అవసరాలుగా మలుచుకుని జోరుగా విక్రయాలు సాగిస్తున్నారు.. బస్సుల్లో లేదా రైల్లలో ప్రయాణం చేస్తున్న బస్టాండ్ లో బస్సు కోసం ఎదురుచూస్తూ ఫ్యాన్ గాలికి చల్లగా కూర్చున్న (మిగతా IIవ పేజీలో)

## కొడాలి నానికి ప్రజలే రాజకీయ సమాధి కడతారు

### - మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:
రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి నానికి ప్రజలే రాజకీయ సమాధి కడతారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండపల్లి భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరో రెండేళ్ల తర్వాత వైసిపి ఓటమి ఖాయమని, జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఉండదు అప్పుడు కొడాలి నాని పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబులపై కొడాలి నాని ఎన్ని విమర్శలు చేసినా వారి స్థాయి ఎట్టి పరిస్థితుల్లో తగ్గదన్నారు. వైసిపిని, కొడాలి నానిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని రాంప్రసాద్‌రెడ్డి జోస్యం చెప్పారు. కొడాలి నాని తప్ప తాగికి తగిన మైకంలో తన భవిష్యత్ ఏంటో అర్థం కావడం లేదన్నారు. ఈసారి గుడివాడలో కార్పొరేట్‌గా కూడా గెలిచే అవకాశం లేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో నాయకులకు నైతిక విలువలు లేకుండా సమాజానికి భయపడకుండా ఇష్టారా జ్యాంగా మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే తగిన సమయంలో వైసిపి నాయకులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైసిపి నాయకులు చాలా మంది వీధిరౌడీలా అసభ్యకర పదజాలాలతో ఇతర పార్టీ నాయకులను మాట్లాడితే ఆ నాయకులకు వైసిపి పార్టీ పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. దానికోసం నాయకులు అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాల్సింది పోయి సమాజాన్ని భ్రష్టు పటిస్తున్నారని మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి అన్నారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్

### - 32 కేజీల గంజాయి, ఒక ఆటో స్వాధీనం

### -విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి



స్వాధీనం చేసుకున్న గంజాయి, ఆటో, ముద్దాయిని చూపుతున్న డీఎస్పీ, సిబ్బంది

కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా మర్రిగూడెం గ్రామానికి చెందిన కివుడు జ్ఞానేశ్వర్ అనే అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను పెండ్లిమర్రి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.1.20లక్షలు విలువ చేసే 32 కేజీల గంజాయి, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి వివరాలు వెల్లడించారు. ఈనెల 1న పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి, కడప రూరల్ సీఐ శ్రీరాం శ్రీనివాస్, వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కడప వైపు నుంచి ఏపీ 39 టీబీ 4615 నంబరు (మిగతా IIవ పేజీలో)

## పాఠశాలలను ఆధునిక విద్యాలయాలు: కలెక్టర్



కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించి, ఆధునిక విద్యాలయాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వి.విజయరామ రాజు విద్యాశాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలులో జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విద్యాశాఖాధికారుల సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మారుస్తూ మనబడి, నాడు-నేడు అనే బృహత్తర కార్యక్రమం ద్వారా అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చింది అధునాతన విద్యా లయాలుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయులదే అన్నారు. ప్రత్యేకంగా స్కూలు మెయింటెనెన్స్ నిధులు, టాయిలెట్ మెయింటెనెన్స్ నిధులతో పాటు ప్రతి పాఠశాలలో రూ.6 వేలు రెమునరేషన్‌తో ఆయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అక్కడ విద్యార్థులకు కావాల్సిన సదుపాయాల్లో ఆయా పాఠశాలలను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేసేందుకు ఎన్నో విద్యా సంస్క రణలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇందులో జగనన్న విద్యా కానుక, జగనన్న గోరు ముద్ద, అమ్మఒడి, మనబడి, నాడు-నేడు లాంటి బృహత్తర కార్య క్రమాలు చక్కగా అమలు కావడానికి విద్యాశాఖలోని ప్రతి అధికారి ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేస్తూ అన్ని విషయాలలో మన జిల్లా మరింత మెరుగైన స్థితిలో ఉండడానికి ఉపాధ్యాయులు, సమన్వయం చేసుకుంటు వెళ్లాలన్నారు. మన బడి, నాడు-నేడు ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే ఎలక్ట్రికల్ సామగ్రి, ఫర్నీచర్, పెయింటింగ్, గ్రీన్ చాకిబోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్, శానిటరీ వస్తువులు కూడా సంబంధిత ఉపాధ్యాయులు, ఇంజినీరింగ్ అధికారులు అటెండెన్స్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖాధికారులు సమగ్ర శిక్ష సెక్టరియల్ అధికారులు, డిప్యూటీ డీఈవోలు నాగరాజు, రాజ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యమా..ప్రభుత్వ అలసత్వమా..

### ఆరురోజుల బాలింత మృతి - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



మృతి చెందిన బాలింత సంధ్య

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :
వైద్యుల నిర్లక్ష్యమా..ప్రభుత్వ ఆలసత్వమో తెలియదు మగబిడ్డకు జన్మనిచ్చి బాలింత ఆరురోజుల వ్యవధిలో మృతి చెందింది. దీంతో కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు. రామసముద్రం మండలం ఆర్‌నడింపల్లె పంచాయితీ ఆర్ కమతంపల్లెకు చెందిన దిగుడు శశికుమార్, సంధ్య దంపతులకు రెండేళ్ళ కుమార్తె చైత్ర కలదు. సంధ్య తిరిగి రెండవ బిడ్డకు ఈనెల 8న గురువారం కాన్పుకోసం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి సుఖప్రసవం చేశారు. ఈ కాన్పులో సంధ్య మగబిడ్డకు జన్మనిచ్చింది. సాధారణ కాన్పు, మగబిడ్డ కలగడంతో కుటుంబసభ్యులు సంతోషంగా ఉన్నారు. డాక్టర్లు డిశ్చార్చ్ ఆమెను చేయలేదు. కారణం అడిగితే ఆరోగ్యశ్రీ కింద కాన్పు చేశామని బిల్లులు కాకపోవడంతో అలాగే వార్డులో ఉంచుకోవడం జరిగింది. దీంతో బాలింతకు జ్వరం మొదలైంది. వైద్యులు పరీక్షలు చేసినా ఫలితం కనపడలేదు. జ్వరం తలకు కొట్టిందంటూ తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈవిషయమై ఆసుపత్రి సూపరింటెంట్ ఆంజినేయులను వివరణ కోరగా బాలింతకు జ్వరం రావడంతో ఇక్కడే చికిత్స అందిస్తున్నామని జ్వరంతగ్గడంతో కుటుంబసభ్యులు కంగారుపడి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళడంతో బయటే మృత్యువాత పడినట్లు వివరించారు. దీంతో చేసిది లేక కుటుంబసభ్యులు మృతదేహాన్ని తీసుకెళ్లిపోయారు.

## మైదుకూరు డిపోలో గేట్ మీటింగ్ ధర్నా



మైదుకూరు, సెప్టెంబర్ 13

ప్రభాతవార్త :

కడప జోనల్ కమిటి పిలుపుమేరకు జోన్ వ్యాప్తంగా (కడప, కర్నూల్, అనంతపురం) ఎక్యుటివ్ డైరెక్టర్‌కు ఇచ్చిన మెమొరాండం సమస్యలు పరిష్కరించనందునకు, మైదుకూరు డిపో కార్యదర్శి వి.ఎస్. రాయుడును అక్రమంగా సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా మంగళవారం ఎర్రబ్యాడ్జిలు ధరించి గేట్ మీటింగ్ ధర్మా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి డిపో కమిటి అడ్వైజర్ వైఆర్కె రెడ్డి, గ్యారేజి కార్యదర్శి వై.ఎస్.రాయుడు మాట్లాడుతూ మైదుకూరు డిపో నందు కార్మికుల సమస్యల పరిష్కారానికి సూపరింటెండెంట్‌కు అనే సార్లు వినతి పత్రాలు ఇచ్చిన వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు సృష్టించ కార్మికులను వేదిస్తున్నారని ఎస్‌టిఐ, సూపరింటెండ్‌లు ఉద్యోగస్తులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జోనల్ కమిటి ఇ.డిని కలసి అన్ని డిపోలలో ఖాళీలను భర్తి చేయాలని, అర్హత మేరకు అన్ని కేటగిరిలలలలో ప్రమోషన్ కల్పించాఆలని తదితర సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటి అడ్వైజర్ వైఆర్‌కె రెడ్డి, కె.పి. రెడ్డి, ఎం.వి. రావు, ఎస్.ఎ. రహీం, కె.ఎం. అహ్మద్, పివిఎం రావు, గ్యారేజి కార్యదర్శి వై.ఎస్. రాయుడు, ఉద్యోగులు గేట్‌మీటింగ్ ధర్నాలో పాల్గోన్నారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

గల ఓ బజాజ్ ఆటోలో యోవేవీ వైపు వస్తుండడాన్ని ఎస్సై వారి సిబ్బంది గమనించడంతో అందులో ఉన్న ఓ వ్యక్తి పోలీసులను చూసి ఆటో వదిలి పారి పోవడాన్ని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన ఆటోను పరిశీలించగా అందులో సీటు వెనక వైపున గంజాయి పొట్లాలు సుమారు 22 కేజీలు ఉన్నట్లు గమనించి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిని జ్ఞానేశ్వర్‌ను విచారించగా తాను అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వాడని కీళ్లమడుగు గ్రామంలో గంజాయి పంటను సాగు చేసి ఏపీలోని ఇతర జిల్లాలకు విక్రయిస్తూ అక్రమంగా సంపాదించేవాడనని తెలిపారు. అలాగే ఈ గంజాయిని తనకు పరిచయం ఉన్న అనంతపురం జిల్లా పట్నం చారుపల్లెకు చెందిన మల్లి అనే స్మగ్లర్‌కు కిలో రూ.4500కు విక్రయిస్తూ అక్రమ రవాణా చేయడంతో పాటు తనకు ఒక ట్రిప్‌కు రూ.లక్ష బాడుగ ఇచ్చే వాడని తమ సిబ్బందికి ముద్దాయి వివరించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. అలాగే ముద్దాయి బ్యాగులో మరో 10 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని అనంతపురం జిల్లాలో గంజాయి వ్యాపారం చేస్తున్న మల్లి అనే వ్యక్తిని త్వరలో పట్టుకుంటామని ఎవరైనా ఇలాంటి ప్రభుత్వ నిషేధిత గుట్కా, గంజాయి లాంటివి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఈ అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ, కడప టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, పెండ్లిమర్రి ఎస్సై, వారి సిబ్బంది వెంకట కృష్ణ, రాజేష్, జయచంద్ర, సుభాన్‌బాషా, రాంప్రసాద్‌లను అభినందించడంతో పాటు వీరికి రివార్డు విషయమై జిల్లా ఎస్పీకి ప్రతిపాదనలు పంపుతామన్నారు. విలేకరుల సమావేశంలో సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానం వెలకట్టలేనిది : వైకాపా నేత మదన్

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13

ప్రభాతవార్త



రాజంపేటలో అన్నదానం చేస్తున్న వైకాపా నేత గాలివీటి మదన్‌మోహన్‌రెడ్డి

అభిమానం వెలకట్టలేనిదని, దానిని ఎప్పుడు కాపాడుకొంటానని నియోజకవర్గ వైకాపా నేత గాలివీటి విజయసాగర్‌రెడ్డి (మదన్) పేర్కొన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను రాజంపేట పట్టణంలో జరిగాయి. పాతబస్టాండులో భారీ కేక్‌ను పార్టీ నాయకుల మధ్య కట్ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అఫిషియల్ క్లబ్ ఆవరణంలో మున్సిపల్ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర, శివమణిరెడ్డి ఆధ్వర్యంలో మదన్ బర్తడే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 40 మంది యువకులు తన భర్తడే సందర్భంగా రక్తదానం చేయడంపై ఎంతో బాధ్యత ఉంచిందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, ఆత్మీయులు చేపట్టిన కార్యక్రమాన్ని చూస్తే తనపట్ల వారికున్న అభిమానం తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, నందలూరు మండల పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, ఇంకా పలువురు పార్టీ నాయకులు భాస కర్‌రాజు, గీతాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## గీతాంజలి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13

ప్రభాతవార్త



క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులు

స్థానిక గీతాంజలి డిగ్రీ కళాశాలలో చెన్నై, బెంగుళూరులలో శాఖలు ఉన్న ఆల్‌షెక్ టెక్నాలజిస్ సంస్థ మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. గీతాంజలి డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు, బయట విద్యార్థులు కూడ 100 మంది పాల్గొన్నారు. 12 మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ చలపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజంపేట మున్సిపాలిటిల్లో వారం రోజుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పనులు పూర్తి

### ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13

ప్రభాతవార్త



రాజంపేట మున్సిపాలిటి పరిధిలో 10 లక్షల వ్యయంతో ట్రాఫిక్ సిగ్నల్స్ పనులు వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డిఎస్‌పి శివభాస కర్‌రెడ్డి, సిఐ నరసింహరాజు, మున్సిపల్ కమిషనర్ ఎన్.జనార్ధన్‌రెడ్డిలతో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ పనులు చేపట్టేవారితో మాట్లాడారు. త్వరలో సిగ్నల్స్ పనులు పూర్తి చేస్తామని వారు అధికారులకు వివరించారు.

## రైతాంగంపై ప్రభుత్వ వైఖరి మారాలి : మలిశెట్టి జతిన్

చిట్వేలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త



ప్రభుత్వ వైఖరి వల్ల వ్యవసాయ రంగం సన్నగిల్లుతుందని రైతు మరింత పేదవాడిగా మారుతున్నాడని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను విడనాడాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మలిశెట్టి జతిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగం మీద సుమారు 80 శాతం మంది అత్యధిక జనాభా ఆధారపడి ఉన్నారని, వ్యవసాయ వనరులపై అనేక పరిశ్రమలు నడుస్తున్నాయని వీరందరి ఆర్థిక స్థితిగతులను గుర్తించుకొని ప్రభుత్వాలు మెరుగైన పద్ధతులను అనుసరించాలని, మోటార్లకు మీటర్లు బిగించడం లాంటి వాటిని విడనాడాలని ఆయన అన్నారు. డ్రిప్ పరికరాలను త్వరితగతిన రైతులందరికి అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటయ్య, రామాంజనేయులు, పెద్దన్న, వెంకటయ్య, నారాయణ, ప్రసాద్, ప్రహ్లాద, శంకరయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో లౌక్యంగా మెలగాలి

పెనగలూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త

ఉపాది కూలీలతో లౌక్యంగా మెలిగి వారి కష్టానికి తగ్గ కూలీ వచ్చేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైస్ ఎంపిపి కొండూరు విజయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామి పథకం ఎపిఒ, టెక్నికల్ అసిస్టెంట్‌లను ఉద్దేశించి వైస్ ఎంపిపి ఉపాది పనుల్లో అవకతవకలను ఉపేక్షించేది లేదని, తమ దృష్టికి పలు సమస్యలు వచ్చాయని, ఒక నెలలో అన్ని సమస్యలు పరిష్కరించుకొని కూలీలకు పనికితగ్గ వేతనం వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత మీపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార యక్రమంలో జడ్‌పిటిసి ఉదయగిరి సుబ్బరాయుడు, ఎంపిడిఒ వరప్రసాద్, ఎపిఒ మురళి, టె క్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేయాల్సి వస్తే ఉరి వేసుకొని చస్తా

(మొదటి పేజీ తరువాయి)

కలిసి కూడ ఫిర్యాదు చేస్తానన్నారు. ప్రజలు తెలివైనవారు అన్నారు. వారిని తప్పుడు ఆరోపణలతో మభ్యపెట్టలేరన్నారు. తాను ఎందుకు వైకాపాను వదలి టిడిపికి వెళతానని ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలోనే తనపై దిగజారి ఆరోపణలు చేశారని మండిపడ్డారు. బోయనపల్లెలో 40 కోట్లు విలువ చేసే 10 ఎకరాల భూమి, మార్కెట్‌యార్డు వెనుక 25 కోట్లు విలువ చేసే భూమి కబ్జా జరుగుతుందని దుష్ప్రచారం చేశారన్నారు. అయితే బోయనపల్లె, తాళ్లపాక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉంటే స్వాధీనం చేసుకోవాలని ఆర్‌డిఒను కలిసి కోరామన్నారు. భూమి ఉంటే ప్రభుత్వ అవసరాలకు, పేదలకు పంపిణీ చేయాలని కోరామన్నారు. అందుకు సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని కోరామన్నారు. ఇకనైనా తనపైన, తన కుటుంబ సభ్యులపైన దుష్ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. చేతులెత్తి నమస్కరిస్తున్నానని తనపై దృష్ప్రచారాలు మానుకోవాలని వివరించారు. తప్పు చేస్తే నిలదీయాలని కోరారు.

## అనుమతి లేని అక్రమ కట్టడాలు ఆపి గోశాల నిర్మాణానికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలు పంపారు కానీ కొంతమంది ధనార్జనతో డబ్బు బలంతో లేని పత్రాలను సృష్టించి భూమిని అనుభవం క్రింద మలుచుకుని అన్యాయంగా గోశాల నిర్మాణానికి ఆటంకాన్ని కలిగిస్తున్నారని ప్రజలు పాపోతున్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి మండలానికి ఒక గోశాల ప్రతి దేవాలయానికి ఒక గోవును ఇచ్చే ఏర్పాటు కూడా ముమ్మరంగా చేస్తున్నట్లు ప్రజలకు తెలిసిందే పూర్వపు రోజుల్లో గోవుకు ఉన్న ప్రాముఖ్యతను ఎవరు చెప్పాల్సిన అవసరం లేదు. అందువలన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో గోశాల నిర్మాణానికి అనుమతిని ఇచ్చి గో సంరక్షణ ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచే గోశాలగా ఏర్పాటు చేసి కులమత బేదాలకు అతీతంగా వర్గ వైశ్యామ్యాలు లేకుండా ప్రజలు రాజకీయ నాయకులు కృషి వల్ల భూ కబ్జా నుంచి అరికట్టి గోశాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి ఆదర్శంగా నిలవాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రభుత్వ భూమి గోశాల నిర్మాణానికి సభ్యులు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. గోశాల నిర్మాణానికి అనుమతి ఇస్తే ఎంతటి ఖర్చైనా కమిటీ సభ్యులు భరించి గోశాల నిర్మాణానికి నాంది పలుకుతారని ప్రజలు కోరుకుంటున్నారు.

## చట్టం అంటే భయంలేని గుట్కా వ్యాపారులు..!

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోనే ఎవరో ఒకరు గుట్కా తీసి గుట్టుకున్న నోట్లో వేసుకుంటే చాలు పరిసరాల్లో గల అందరికీ కంపుతో ముక్కు పూటలు అదురుతాయి. ఈ ఘాటు వాసనకు ముక్కు మోసుకోవడం లేదా దూరంగా వెళ్లిపోవడం తప్ప ఏమీ అనలేని నిస్సహాయ పరిస్థితి. పోరుమామిళ్ల పట్టణంలో ఏదైనా పనిమీద బయటకు తిరిగితే ప్రతి ఒక్కరికి రోజు ఇలాంటి అనుభవం ఎక్కడో ఒక చోట ఎదురవుతుంది. జిల్లాలో ఎక్కడైనా గుట్కా లభించిన వ్యాపారులు వినియోగదారులు కొంత దాపరికంతో ఈ వ్యవహారం చేస్తారు. కానీ పోరుమామిళ్లలో మాత్రం గుట్కా రవాణా అన్ని కూడా బహిరంగ రహస్యం. ముఖ్యంగా యువత లారీడ్రైవర్లు ఆటోవాలాలు కూలి పని చేసుకునేవారు. పారిశ్రామిక రంగంలోని కార్మికులు గుట్కా కు బానిసలుగా మారుతున్నారు. రాత్రి పగలు లేకుండా పనికి యువతను గుట్కా రమణాకు వినియోగించుకుని పోలీసులకు పట్టుబడి వారి జీవితాలు నాశనం అవుతున్న వ్యాపారుల ధన దాహం తీరడం లేదు. పట్టణంలో కొందరు వ్యాపారులు పులి మనిషి రక్తం రుచి మరిగినట్లు ఎన్ని కేసులు పెట్టినా చట్టం అంటే భయం లేకుండా ధైర్యంగా గుట్కా వ్యాపారం నిర్వహిస్తున్నారు. గతంలో మట్కాకింగ్‌లా ఉండేవారు. ఇప్పుడు గుట్కా కింగ్‌లా పోరుమామిళ్లను ఏలుతున్నారు. పోలీసులు ఇలాంటి అక్రమ వ్యాపారం చేస్తున్న గుట్కా వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన అన్నిటికి అలవాటు పడ్డ వారిలో ఎలాంటి మార్పు రాకపోవడం విశేషం. యువతను పాడు చేస్తున్న ఇలాంటి వారి ఆస్తులను సీజ్ చేసి వారికి భారీ అపరాధ రుసుము విధించడం పట్టణ బహిష్కరణ చేయడం లాంటి గట్టి చర్యలకు పోలీసులు ఉపక్రమించకపోతే వారిలో మార్పు రాదని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా పోలీస్ అధికారులు గుట్కా విక్రయదారులపై నిగా పెట్టి పోరుమామిళ్ల మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో గుట్కా ప్యాకెట్లు అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## రైతుభరోసా కేంద్రాల్లో పశువిజ్ఞాన బడి

### పశుసంవర్ధకశాఖ డిడి అబ్దుల్‌ఆరిఫ్

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ అబ్దుల్ ఆరిఫ్

రైతుభరోసా కేంద్రాల్లో ప్రతినెలా ఒకసారి పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పశుసంవర్ధశాఖ రాజంపేట డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ ఆరిఫ్ పేర్కొన్నారు. మంగళవారం బోయనపల్లె, ఊటుకూరు, ఆకేపాడు గ్రామాల్లో పశువిజ్ఞానబడి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రైతులకు పశువులు, మేకలు, గొర్రెలు పెంపకం, వాటిలో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై వివరించారు. జెడి డాక్టర్ కె.ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేత ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, పశువైద్యులు కె.భాగ్యవతి, ఎస్.శరత్‌కుమార్‌రెడ్డి, అలాగే పశువైద్య సహాయకులు ఎం.వరదయ్య, కె.భాను, ఎల్ఎస్ఎ టి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న బిడ్డను ఆదుకోండి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ఊపిరితిత్తుల వ్యాధిలో మా కుమారుడు మేదర వంశీ బాధపడుతున్నాడని, రోజూ ఆక్సిజన్ కోసం రూ.1000 ఖర్చు అవుతోందని మేదర వెంకటమ్మ బాధను వ్యక్తం చేశారు. వైద్యం కోసం ఇప్పటికే చాలా ఖర్చు అయిందన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని కోరారు. మంగళవారం కడప నగరం పాతక కడప హరిజనవాడలో ఉండే మేదర వెంకటమ్మ విలేకరులతో మాట్లాడుతూ మా కుమారుడైన ఎం.వంశీ(26) ఊపిరితిత్తులు పని చేయవని డాక్టర్లు చెప్పారన్నారు. ఊపిరితిత్తుల వైద్యం కోసం రూ.10లక్షలు వరకు అప్పులు చేశామని చికిత్స కోసం సుమారు రూ.60లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. ఇంటి పెద్ద అయిన నా భర్తను కోల్పోయానన్నారు. కూలి పనులు చేసుకుంటూ బతికే తనకు ఆదరవు లేదని నా బిడ్డకు రోజుకు ఒక సిలిండర్ ఆక్సిజన్‌కు రూ. వెయ్యి అవుతుందని ఇలా ఎన్ని రోజులు నేను నా బిడ్డను కాపాడుకోవాలోనని ఆమె వేడుకుంది. మా అబ్బాయి ఆరోగ్యం క్షీణిస్తోందని దాతలు తమ ఎస్‌బీఐ ఖాతా నెంబరు 33466004239, ఐఎఫ్‌సీ నెంబరు ఎస్‌బీఐఎన్0012676 సహాయం చేయాలని కోరారు. వివరాలకు 9391267309, 7989134266 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## హత్యానేరం కేసులో నిందితుడు అరెస్ట్

### సిఐ విశ్వనాధ్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో 2020 నందు లాంగ్ డ్రైవర్‌లు ఇరువురు అతిగా మద్యం సేవించి మాటా మాట పెరిగి ఒకరిని హత్య చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్‌పి నిందితుడిని తమిళనాడు రాష్ట్రంలో అరెస్ట్ చేసి రైల్వేకోడూరు కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రైల్వేకోడూరు పట్టణంలో కోడూరు బైపాస్‌రోడ్డు నందు కంపచెట్ల మధ్యలో ఐదుగురు పేకాట రాయుళ్లను గుర్తించి అరెస్ట్ చేసి వారివద్ద నుండి 18600 డబ్బును స్వాధీనపరుచుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ-2 హేమాద్రి, పోలీసు సిబ ్బంది పాల్గొన్నారు.

## కడప జోన్ వ్యాప్తంగా 2వ రోజు ఆందోళనలు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13,

ప్రభాతవార్త:



కడప డిపో నందు ఎర్ర బ్యాడ్జీలతో ఫస్ట్ సర్వీస్ నుంచి విధులకు హాజరై టీ విరామ సమయంలో గేట్ మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి జోనల్ కమిటీ ఇచ్చిన 36 డిమాండ్లను సత్వరమే పరిష్క రించాలని మైదుకూరు డిపో కార్యదర్శి వీఎస్ రాయుడు సస్పెన్షన్ రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఎన్ఎంయూఏ కడప డిపో కమిటీ ఈ కార్యక్రమంలో కడప డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ జయరాం, కోశాధికారి టీఎం బాషా, గ్యారేజ్ కార్యదర్శి ఎస్ఏఎం బాషా, సంయుక్త కార్యదర్శులు జయకుమార్, శ్రీధర్, మూర్తి, రామచంద్ర, ఎల్.ఎన్‌రావు, హరిప్రసాద్, ఖాజా, సుబ్బారావు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన సీపీఎం నాయకులు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13,

ప్రభాతవార్త:



కడప నగరం చెత్తపన్ను రద్దు చేయాలని శాసనసభలో చర్చ జరిగేలా చూడాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాను సీపీఎం కడప నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రతి నిధి బృందం కలిసి అంజాద్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ బృందం లో సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, కమిటీ సభ్యులు ఓబులేసు, ఫరూక్ హుసేన్‌లు ఉన్నారు. సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ మాట్లాడుతూ యూజర్ ఛార్జీలు భారం పడడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. చెత్త పన్ను రద్దు అంశాన్ని శాసనసభలో సీఎం దృష్టికి తీసుకెళ్లి రద్దు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## వ్యవసాయ బోర్లకు మోటార్ల బిగింపునకు కలిసి రండి : ఏఈ

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని వ్యవసాయ బోరు మోటార్ల రైతులు మీటర్లు బిగించుకోవాలని విద్యుత్తుశాఖ ఏఈ మదన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మీటర్ల బిగింపుపై అపోహలకు పోవద్దని రైతులు మీటర్లు బిగించి తాము ఎంత విద్యుత్తు వాడుతున్నామో తెలుసు కోవడంతో పాటు దొంగ సర్వీసులు బయటపడి అక్కడ సమస్యలు తెలుసుకోవచ్చని దీంతో రైతులకు నాణ్యమైన విద్యుత్తు సకాలంలో అందజేస్తామన్నారు. రైతులు వెంటనే బ్యాంకులో తమ ఖాతాలు తెరిస్తే రైతులు వాడిన విద్యుత్తు ధర వారి అకౌంట్‌లోనే జమ చేస్తామన్నారు. నూతన వ్యవ సాయ బోర్లకు విద్యుత్తు కనెక్షన్‌కు బోరు సర్టిఫికెట్, ఇన్‌కంట్యాక్స్ సర్టిఫికెట్, వీఆర్వో సర్టిఫికెట్ కార్యదర్శి వద్ద క్లియరెన్స్, వోల్టా చట్ట క్లియరెన్స్ పట్టాదారు పాసు పుస్తకం, వన్‌బి, ఫొటోలతో దరఖాస్తు మండలంలో 4100 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు గాను ఆరు లక్షల బకాయిలు ఆర్‌డబ్ల్యూఎస్, వీధిలైట్లు బకా యిలు రూ.60లక్షలు తహసీల్దారు కార్యాలయం రూ.9లక్షలు అధికంగా బకాయిలు ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించడం వల్ల ఎలాంటి నష్టం ఉండదని రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

## ఫుడ్ ప్రాసెస్ యూనిట్ల రుణాలతో అభివృద్ధి సాధ్యం

### - మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13,
ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని నిరుద్యోగ యువత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల రుణాల ద్వారా పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి చేయాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి కోరారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మురళీ మాట్లాడుతూ (పీఎంఎఫ్ఎంఈ) ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకంలో లబ్ధిదారుడు రూ.10లక్షల వరకు సబ్సిడీ రుణం పొందవచ్చన్నారు. అందులో 35శాతం సబ్సిడీ, 50శాతం కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ రూపంలో ఇవ్వనుండగా లబ్ధిదారుడు 15% తన వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంలో నూతన ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యక్తిగత గ్రూపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని వారు తయారు చేసే ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. సదసులో ఐకేపీ సీసీలు పుష్ప, శ్రీనివాస్, భవానీశంకర, సుబ్బరామయ్య శెట్టి, రమణ హెడ్‌డీ తులసీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో దళితులపై దాడులు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13,

ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు అధిక మయ్యాయని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల ప్రేమ్‌కుమార్ విమర్శించారు. జగన్ పాలనలో దళిత లకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. మంగళవారం కడప జిల్లా బాజాపా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దబ్బల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కడప నగరంలోని బాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల ప్రేమ్‌కుమార్ హాజరయ్యారు. 10 మంది కొత్త వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీ మోర్చా నాయకులకు వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పార్టీ నిర్మాణం గురించి, పార్టీలోని బాధ్యతల గురించి, కమిటీల నియామకం గురించి ఆయన వివరించారు. అనంతరం అనారోగ్య కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.కృష్ణను తన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి నాగరాజు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కల్యాణ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శులు నవీన్, చిన్న ఓబన్న, సరస్వతమ్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు హరినారాయణరావు, జిల్లా కార్యదర్శి అనంత కేశవ పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ.10,116 విరాళం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 13,

ప్రభాతవార్త:



దప్పేపల్లె పంచాయతీలోని డి.రామాపురంలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి అమ్మవారి గుడికి వంసత రవిశంకర్‌రెడ్డి రూ.10,116 విరాళంగా ఇచ్చారు. అమ్మ వారి గుడి పెద్దదిగా ఏర్పాటు చేస్తున్నామని దాతలు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ కేశవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూగి శ్రీరాములు, వెంకటేష్, వెంకటయ్య, ఆంజనేయులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎన్‌ఆర్టీఎస్ సహకారంతో క్షేమంగా స్వదేశానికి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13,

ప్రభాతవార్త:



జీవనోపాధి కోసం రెండేళ్ల క్రితం కువైట్‌కు వచ్చి ఏజెంట్ల చేతిలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలకు చెందిన పసుపు లేటిరోజా, వడ్డిపల్లి శివమ్మలు మోస పోయారని ఏపీఎన్‌ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ పేర్కొన్నారు. సరైన పని దొరకక ఇరువురు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. స్వదేశానికి వెళ్లేందుకు ఏపీఎన్‌ఆర్టీఎస్‌ను సంప్రదించారని చెప్పారు. రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వరరెడ్డి స్పందించి మమిళల విష యంపై కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడారన్నారు. సంబంధిత పేపర్ వర్క్ పనులు పూర్తి చేవారని చెప్పారు. ఇండియాకు క్షేమంగా స్వదేశానికి మహిళలు చేరుకున్నారని వెల్లడించారు. ప్రవాసాంధ్రుడు బాలయ్య రెండు నెలల పాటు మహిళలకు నివాసం ఏర్పాటు చేశారని తెలిపారు. భారత రాయబార కార్యాలయానికి వెళ్లి పనులు పూర్తి చేసేందుకు వారికి పాలతోట మణి సహకరించారన్నారు.

## గర్భనిర్ధారణ చట్ట ప్రకారం నేరం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



గర్భ నిర్ధారణ చట్ట ప్రకారం నేరమని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి డా శాంతికళ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్కానింగ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితి బాగుందా లేదా అనే దాని కోసం స్కానింగ్ చెయ్యాలని, లింగ నిర్ధారణ కోసం స్కానింగ్ చెయ్యకూడదని అలా ఎవ్వరైనా చేస్తే గర్భ నిర్ధారణ చట్టం ప్రకారం 50000/- జరిమానా, కఠిన చర్యలు తప్పవని, అలాగే గర్భవతి స్కానిం గ్కు వచ్చినపుడు వారి పూర్తి వివరాలు రికార్డు నందు వ్రాయాలని మరియు కంప్యూటర్ నందు ఆన్ లైన్ చెయ్యాలని, రిజిస్టర్లు సక్రమంగా వుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్థిన గణనాథునికి విశేష పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



వై ఎం ఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు సంకష్టహర చతుర్థి సంద ర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీ గణ పతి స్వామి వారికి విశేషంగా పంచా మృ తాభిషేకం పూజ, అర్చన, వ్రతము, మహా మంగళ హారతులు, మహా నివేదనం నిర్వహించారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చెత్త సేకరణకై బుట్టలు పంపిణీ

పెండ్లిమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లటూరు పంచాయతీ కేంద్రంలో మంగళవారం పంచాయతీ సెక్రటరీ లక్ష్మీపతి, ఉపసర్పంచ్ నాగార్జునరెడ్డి సొంత ఖర్చులతో దాదాపు 60 చెత్త బుట్టలను ప్రధాన రహదారిలో ఉన్న కిరాణా షాపులకు ఇంటి ముందు ఉన్న చెత్తా చెదారాన్ని వీధిలో పడేయకుండా తామిచ్చిన చెత్త బుట్టలలో మాత్రమే వేయాలని చెబుతూ ఈ బుట్టలను పంపిణీ చేయడం జరిగింది. బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని వెల్ల టూరు బీసీ నాయకుడు హుసేన్ చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ నందిని, ఏఎన్ఎం రోజా, వాలంటీర్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండలంలోని పాత సంగటిపల్లె సచివాలయం సిబ్బంది మంగళవారం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం సార్ థ్యాంక్యూ అంటూ నినాదాలు చేశారు. సచివాలయ సిబ్బందిని రెగ్యులర్ చేయడంతో సీఎం జగన్‌కు ఈ పాలాభిషేక కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రషంలో అవినీతి పాలన..

### - మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ఏపీలో జీఎస్టీ కంటే జేఎస్టీ బాగుంది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు రిలీఫ్ ఇచ్చారు. టూరిజం టూరుకు పోయిందని మాజీ మంత్రి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని విమర్శించారు. ఎర్రచందనాన్ని ఇతర దేశాలకు అక్రమంగా తరలిస్తున్న జగన్ ప్రభుత్వం అడ్డుకట్ట వేయలేదని ధ్వజమెత్తారు. ఇసుక మాఫియా పెట్రేగిపో తోందని మండిపడ్డారు. మంగళవారం కడప రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డిలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 3 వరకు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాపోరు, వీధి సభలు పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని వెల్లడించారు. 5వేల సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఏపీని అప్పుల ఏపీగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మంగళవారం అప్పుల కోసం ఆర్థిక మంత్రి ప్రయ త్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్లు దయనీయంగా ఉన్నాయి. కేంద్రం నిర్మించే నేషనల్ హైవేస్ మాత్రం అద్భుతంగా ఉన్నాయన్నారు. ఐదు రకాలుగా విద్యుత్తు ఉత్పత్తి జరుగుతున్నా ఏపీలో విద్యుత్తు కోతలు అధికంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్రం ఇస్తున్న నిదులను జగన్ సర్కారు పక్కదారి మళ్లిస్తున్నదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగి సంవత్సరమైనా అతీగతీ లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పి.సురేష్, శ్రీనాథ్‌రెడ్డి, అంకాల్‌రెడ్డి, చలపతి, లక్ష్మీనారాయణరెడ్డి, పవన్, లక్ష్మణ్‌రావు, దుర్గ, అనంత పాల్గొన్నారు.

## ఆర్‌బీకేల్లో వాలంటీర్లకు దరఖాస్తులు

దువ్వూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలోని రైతు భరోసా కేంద్రంలో వాలంటీర్లను నియమించాలని ఆదేశాలు రావడంతో వాటి నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు ఒక్కో రైతు భరోసా కేంద్రానికి ఒక్కో వాలంటీరును నియమిస్తారని, మండలంలో 15 కేంద్రాలున్నాయని అందులో భాగంగా 15 మందిని నియమించే అవకాశం ఉందన్నారు. ఇందుకు గాను ఇంటర్‌లో బైపీసీ చదివి ఉండాలని వారు అదే సచివాలయ పరిధిలోని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1 కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే ఎంపీడీవో, వ్యవసాయాధికారి, పంచాయతీ కార్యదర్శిలు కలిసి ఒకరిని ఎంపిక చేస్తారని తెలిపారు. వీరు ఆర్‌బీకేల్లో ఉంటూ రైతులకు సలహాలు ఇవ్వాల్సి ఉంటుందని అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సచివాలయ భవనాన్ని పరిశీలించిన డీఈ

దువ్వూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ శాఖ డీఈ సోమశేఖర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన ఎడమడక, చిన్నసింగనపల్లె, నీలాపురం తదితర గ్రామ సచివాలయాలను పరిశీలించారు. పూర్తయిన భవనాలను త్వరలో ప్రారంభిస్తామని నిర్మాణాలు చేపట్టని వాటిని పూర్తి చేయాలని కోరారు. 15 గ్రామ సచివాలయ భవనాలు పూర్తి కావస్తున్నాయని రైతు భరోసా కేంద్రాలు కొన్ని చోట్ల మొదలు కావాల్సి ఉందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీలు, మిల్క్ సెంటర్ భవనాలను కూడా నిర్మించాలన్నారు. వీటిని త్వరితగతిన నిర్మిస్తే సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మొదలు కాని చోట వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు. ఆయన వెంట ఏఈ సుబ్రమణ్యం ఉన్నారు.

## భూ రీ సర్వేలో కీలక పాత్ర పోషిస్తా : సర్వేయర్ నరేంద్ర

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమంలో తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఆర్ఐ, ఇతర అధికారుల సహకారంతో కీలక పాత్ర పోషిస్తానని నూతన సర్వేయర్ నరేంద్ర ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పని చేసిన ముబారక్ కృషిని కొనియాడుతూ ఆయన స్ఫూర్తితో మండలంలో భూ రీ సర్వే పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రైతులు తన దృష్టికి తెస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిష్కరించగలమని చెప్పారు. నూతన సర్వేయర్‌ను తహసీల్దారు కళావతి, డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్, ఆర్ఐ రవి, మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు శుభాకాంక్షలు తెలిపారు.

## పేద క్రీడాకారిణులకు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం స్థానిక ఐడియల్ పాఠశాలలో చదువుతూ జంప్రో క్రీడలలో రాణించి అంతర్జాతీయ స్థాయిలో ఎన్నికై థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో నిర్వహించే పోటీలకు వెళుతున్న ఇద్దరు పేద క్రీడాకారిణులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిస్తూ క్రీడలపై తనకున్న ఆసక్తి గౌరవాన్ని చాటుకున్నారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే రాచమల్లు నివాసంలో తనను కలిసిన జంపింగ్ జంప్ రోప్ క్రీడాకారిణులు షేక్ సుమయ షేక్ ఆసియాలకు ఆయన అభినందించారు భవిష్యత్తులో మరింత రాణించి ప్రొద్దుటూరుకే కాకుండా దేశ గౌరవాన్ని పెంచే ప్రయత్నంలో తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. వివరాల్లోకి వెళితే నవంబర్ 18 నుండి20 వరకు బ్యాంకాక్ నందు జరిగే క్వీన్స్ కప్ పోటీలకు ప్రొద్దుటూరు షేక్ సుమయ, షేక్ అఫియా లు అర్హత సాధించగా, పేదరికం కార ణంగా విదేశాలకు వెళ్లి పోటీలలో పాల్గొనలేని పరిస్థితిని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీ ధర్ రెడ్డి ద్వారా తెలుసుకొని వారికి చెరో యాభై వేలు ఆర్థిక సాయం అందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ క్రీడాకారిణులు ఇద్దరు తన నియోజకవర్గం వారు కావటం తనకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో అటు కుటుంబ గౌరవాన్ని ఇటు దేశ గౌరవాన్ని పెంచుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పేదరికం నుండి దేశానికి పేరు తెచ్చే ఆణిముత్యాలు పుడతారనటానికి ఇదే నిదర్శనం అన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు పేదరికం అడ్డుగోడలా శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటు ప్రభుత్వం నుండి ఇటు కుటుంబం నుండి ఆర్థిక సహాయం లేకపోవటం వలన ప్రతిభ గల క్రీడాకారుల నైపుణ్యం మరుగున పడిపోతుందని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో క్రీడాకారులకు ప్రోత్సాహకాలు కొరవడ్డాయన్నారు. క్రీడలలో రాణించే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు, పిల్లలు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జీవితంలో విజయం సాధిస్తారని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ధన వంతులు సంపాదించిన సొమ్ములో ఇలాంటి క్రీడలలో రాణిస్తున్న మట్టిలో మాణిక్యాలను ప్రోత్సహించాలని అప్పుడే తమ సంపాదనకు సార్థకత ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, క్రీడాకారిణుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్రాసులకు ముద్రలు తప్పనిసరి

### పరిశీలనాఅధికారి..నాగరాజు

పెద్దమండ్యం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



చిల్లర, కిరాణా కొట్టు వ్యాపరస్తులు,ధాన్యంకొనుగోలు దారులు వారికాటాలకు తూనికల అధికారులచే పరీక్షించి ము ద్రలు వేయించుకోవాలని తూనికల పరిశీలనా అధికారి ఎన్ నాగరాజు అన్నారు. పెద్దమండ్యంలో గత రెండు రోజులుగా కాటాలకు స్కేల్లకు, త్రాసులకు బస్టాండ్ బ్యాంకువెనుక రైసుమిల్లులో ముద్రలు వేస్తున్నారు. వేయించుకోవాలని సూచించారు. అలా వేయించుకోకుండా నిర్లక్ష్యం చేసి తూనికల్లో వ్యత్యాసం జరిగినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకారెండురోజులు ఇక్కడేవుంటామని అందరూ ముద్రలు వేయించుకోవాలని అన్నారు.10 నుండి 20 కేజీలకు రూ.1000, 20 నుండి 150 కెజీలకు రూ.1300 చెల్లించాలన్నారు. సంవత్సరం లోపల ఏమైనా రిపేరీలు వచ్చినా మాకు తెలియజేస్తే మేమే మీఇంటికి వచ్చి ఉచితంగా రిపేరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ ఇంజనీర్లు, జినాయుడు, ఎఈశ్వర్, కెమోహన్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న వైసిపి పాలన

పెద్దమండ్యం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



అన్నమయ్యజిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన విద్యా ఆగ్రహ దీక్షలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, కార్యదర్శి బోడెం బానుయాదవ్‌లు పాల్గొని విజయవంతం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం లోకి వచ్చినప్పటి ను ండి విద్యార్థుల వ్యతిరేక విధానాలను వివరించారు. 77వజీవో తీసుకొచ్చి పిజిచదివే విద్యార్థులకు ఫీజు రీంబర్స్‌మెంట్ విదానాన్ని రద్దుచేశారు. 117వజీవో తీసుకొచ్చి 4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో కలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రీఎంబర్స్‌మెంట ను చెల్లించాలన్నారు. పాతపద్దతిలో ఫీజ రీఎంబర్స్‌మెంటును కళాశాల యాజమాన్యం కు చెల్లించాలని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడం వల్ల సమస్యలు వస్తున్నాయన్నారు. వివిద శాఖల్లో ఖాళీగా ఉన్న 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యమ్రంలో పొలిశివకుమార్, గద్దంరమేష్ ప్రసాద్, హర్షకిరణ్, శ్రీనాద్, శివ పాల్గొన్నారు.

## మహిళకు పాముకాటు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

అడవి ఫలసాయం కోసం వెళ్ళిన ఓ మహిళను పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థలకు గురైంది. ఈ సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు. చీకలబైలు పంచాయితీ ఉగ్రారం గ్రామానికి చెందిన సుశీల(35) స్థానిక పొలంలో శీతాఫలం కాయలనుకోస్తుండగా పొదల్లో దాగి ఉన్న పాము కాటే వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. చికిత్సల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు.

## కల్వర్టును ఢీ కొన్న బైకు...వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



ఓ ద్విచక్రవాహాన్ని వేగంగా నడుపుతూ రోడ్డుపక్కన ఉన్న కల్వర్టును ఢీ కొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన వాల్మీకిపురంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు పుంగ నూరు మండలం మంగళం పంచాయితీ చెలిమిగడ్డకు చెందిన పరమేష్(26) మరోకరుతో ద్విచక్రవాహనంలో వాల్మీకిపురం వైపు వెళ్ళాడు. తిరుగు ప్రయాణం లో జగ్రావారిపల్లె మలుపు వద్ద ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరమేష్ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. గాయపడిన మరో క్షతగాత్రున్ని వైద్యులు వైద్యసేవలు అందిస్తుండగా తేరుకొన్న యువకుడు పరారయ్యాడు. వాల్మీకిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిట్స్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలోని అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ చదువుతున్న 116మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల్ మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌సి.యువరాజ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆల్‌ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రగతి సింగిల్‌ఘర్ చైల్డ్ స్కాలర్ సిఫ్‌లను మంజూరు అయినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బిటెక్‌కు చెందిన 23మందికి, సెకండ్‌ఇయర్ 42,మందికి మూడవ సంవత్సరం 19మందికి, నాల్గవ సంవత్సరం 26మంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ.50లేవు చొప్పున స్కాటర్ షిప్‌లను అందుకొన్నట్లు తెలిపారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, డైరెక్టర్ కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, స్టూడెంట్స్ వెలేఫేర్ ఆపీసర్ మౌళాలిలు అభినందించారు.

## జిల్లా మహాసభను జయప్రదం చేయండి

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో బుధవారం జరిగే ఏపి చేనేత కార్మిక జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం మదనపల్లె డివిజన్ అధ్యక్షులు శేషాద్రి, సిఐటియు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హరిశర్మలు సంయుక్తుంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను విడుదలచేశారు. సమావేశంలో చేనేత కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కావున ప్రతి కార్మికుడు తప్పక హాజరు కావాలని కోరారు.

## కేంద్ర ఆహార భద్రత పంపిణీ పని తీరు బేష్

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



కేంద్ర ఆహార భద్రతా చట్టం కింద పంపిణీ చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాన్ అన్నాయోజన, అంత్యోదయ, అన్నాయోజన పథకాల కింద చౌక దుకాణాల్లో పంపిణీ చేసున్న బియ్యంపై మంగళవారం కురబలకోట మండలంలోని చౌకదుకాణాల్లో కేంద్రబృందం విచారించింది. ఈ పథకం కింద ఉచిత బియ్యం ఆగస్టు,సెప్టెంబర్ నెలలో బియ్యం పంపిణీ విదానాన్ని గురించి కేంద్ర బృందం జీఎన్.శర్మ, సభ్యులతో పాటు అన్నమయ్యజిల్లా డిఎస్‌ఓ రఘురామ్, డిఎం శ్రీనివాసులు కార్డుదారులను విచారించారు. ఎన్ఎఫ్ఎస్ఎ పథకం కింద పంపిణీ అవుతున్న ఎంబియు ద్వారా పంపిణీ అవుతున్న విధానాన్ని అడిగి తెలుసుకొన్నారు. చౌకదుకాణానికి ప్రతినెలా సరఫరా అయ్యే బియ్యం, కంది పప్పు, చక్కెర, కార్డుదారులకు విక్రయించే ధరలను అడిగి తెలుసుకొన్నారు. డీలర్‌ను పంపిణీ చేయు విధానం గురించి విచారించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వారివెంట మదనపల్లె సిఎస్‌డిటి రెడ్డెప్ప, తహశీల్దార్ భీమేశ్వర్, విఆర్‌ఓ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ధర్నా

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :




మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు సాంబశివ ఆధ్వర్యంలో మున్సిపల్‌కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణ, పాలన బాధ్యతలను విద్యాశాఖకు అప్పగిస్తే స్వీపర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పెండింగ్ జీతాలను అడిగితే ఒకరిపై ఒకరు వేసుకొంటూ కాలయాపన చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## చింతపండు తయారీ విధానాన్ని తెలుసుకొన్న కేంద్ర బృందం

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



కేంద్ర జాతీయ ఆహార భద్రతా పంపిణీ పరిశీలించడానికి వచ్చిన కేంద్రబృందం సభ్యులు చింతపండు తయారు విధానాన్ని పరిశీలించారు. కేంద్ర బృంద సభ్యులు జీఎన్.శర్మను మంగళవారం అంగళ్ళులోని చౌకదుకాణాన్ని పరిశీలించిన అనంతరం అక్కడ చింతపండు తయారు దారులను అడిగి తెలుసుకొన్నారు. ముడిసరుకును ఎక్కడ నుంచి తీసుకు వస్తారు. తయారు చేసి ఎక్కడ విక్రయిస్తారంటూ ఆరా తీశారు.

## ఏఎన్ఎం నిర్మల సేవలు అభినందనీయం

### సర్పంచ్ రెడ్డిరామ్

కలికిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీ ఏఎన్ఎంలుగా విదులు నిర్వహించి చింతపర్తి పిహెచ్‌సికి ఏఎన్ఎంగా బదిలీ అయిన నిర్మలమ్మ సేవలు అభినందనీయమని మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. మంగళవారం పంచాయితీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించారన్నారు. మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిఆదర్శంగా నిలిచిందిదన్నారు. నిర్మలమ్మను ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించాలని సర్పంచ్ సూచించారు. అనంతరం ఏఎన్ఎం నిర్మలమ్మను సత్కరించి బహుమతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్య, సిహెచ్‌ఓ ఇందిరాదేవి, సూపర్‌వైజర్లు హేమలత, ఏఎన్ఎంలు రాజేశ్వరి, పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మ, ఆశా కార్యకర్తలు ఖాదర్‌బీ, సుమలత, మంజుల, హేమలత, ఎంఎన్‌హెచ్‌ఓ సాహిదా వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు జగన్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే మన ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సోములవారిపల్లె పంచాయితీ పరిధిలోని పెన్నానగర్‌లో సర్పంచ్ మోపురి ప్రశాంతి మండల అధ్యక్షులు సాన బోయిన శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల సంఖ్యపై ఆరా తీశారు. ఆహారం తాగు నీరు, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ పథకాల లబ్ది తీరును వివరించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసర మైన త్రాగు నీరు విద్యుత్తు రోడ్లు మురుగునీటి కాలువలు లాంటి మౌలిక వసతుల కల్పనాపై ఎలాంటి అశ్రద్ధ చూపవద్దని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య వైసీపీ నాయకులు బండారు సూర్యనారాయణ, ఎద్దుల రాయపరెడ్డి నంగునూరు పల్లె యాలం శంకర్ యాదవ్ కంభం పాములేటి, సచివాలయ సిబ్బంది వైసిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్‌ది మోసపూరిత పరిపాలన

### - జిల్లా పార్లమెంటు అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోసపూరితమైన పరిపాలన సాగిస్తున్నారని జిల్లా టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్తానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ పెట్టుబడులని, ఉద్యోగాలని చెబుతూ ప్రజలను, నిరుద్యోగులను, యువతను మోసం చేస్తున్నారన్నారు. సొంత జిల్లాలో స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభించి కనీసం కాంపౌండ్ వాల్‌ను కూడా నిర్మించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రాజోలి, గండికోట రిజర్వాయరు ముందపు బాదితులకు పరిహారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని మండిపడ్డారు. పెన్నానదిలో వంతెన ఒక ఫిల్లర్ కొట్టుకొని పోతే వాటిని సరి చేసేందుకు పది నెలలు గడిచినా 2 పిల్లర్లు వేయలేని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను కట్టగలదా అని ప్రశ్నించారు. వనగ పంటకు రూ.6వేలు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. త్వరలోనే గండికోట ముంపు వాసులు, స్టీల్ ప్లాంట్, వంతెన వంటి సమస్యలపై ప్రణాళిక ఏర్పాటు చేసి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టీడీపీ నాయకులు కొండయ్య, మైనార్టీ నాయకులు ఖదీర్ పాల్గొన్నారు.

## అనుమతించిన వారికే ఇసుక : ఎస్పి

కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు విక్రయాలను నిర్వహించేందుకు వెంచర్స్ జయ ప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్(జేపీవీఎల్) టెండర్ల ద్వారా అనుమతి పొందిందని, జేవీవీఎల్ వారు అనుమతించిన వ్యక్తులకు మాత్రమే రాష్ట్రంలో ఇసుక విక్రయాలను నిర్వహించేందుకు అనుమతి ఉందని ఎస్పి అన్బురాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్, లేదా ఇతర పేర్లతో ఎటువంటి ఇసుక లావాదేవీలు జరిపినా చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## జోరుమీదున్న...మంగతాయి

### - లోపల బయటా ఆటలే అధికం
### - మండలాల నుంచి తరలివస్తున్న పేకాట రాయుళ్లు
### - కేంద్ర బిందువైన పిటిఎం బస్టాండు

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



నియోజకవర్గమంతటా కరువు విలయతాండం చేస్తోంది. పేకాట రాయుళ్ళు మాత్రం లక్షల రుపాయలతో మహా జోరు గా మంగతాయి ఆటను కొన సాగిస్తు న్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలలోని అటవీ ప్రాంతాలను పేకాట స్థావరాలుగా చేసుకొని భారీగా జూదం ఆడుతున్నారు. అన్నమయ్య జిల్లా నుంచే కాక అటు కడప జిల్లాలోని అనువుగా ఉన్న నియోజకవర్గాల నుంచి, జిల్లాకు ఆనుకొని ఉన్న కర్నాటక రాష్ట్రం పలు జిల్లాల నుంచి పేకాట రాయుళ్ళు ఉదయం 8గంటల నుంచి 10గంటలలోగా సెల్‌పోన్ల ద్వారా సమాచారం అందుకొని వాలిపోతున్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా వారు తెలిపిన స్థావరాలకు దర్జాగా చేరుకుంటున్నారు. నియోజకవర్గంలోని తంబళ్లపల్లె, పిటిఎం, బి.కొత్త కోట మండలాలే కాకుండా కర్నాటక బార్డర్, శ్రీనివాసాపురం, బురకాయలకోట, ములకలచెరువు, నల్లచెరువు మీదుగా అనంతపురం జిల్లా, కదిరి, ముదిగుబ్బం, రాయచోటి మీదుగా కడప జిల్లాల నుంచి తరలివస్తున్నారు. రాయచోటి, చిన్న మండ్యం, పెద్దమండ్యం, గుర్రం కొండ వంటి కొండ ప్రాంతాలకు చేరుకొని వారి వారిస్థావరాలను ముందుగా గుర్తించుకొన్న స్థానాలకు చేరుకొంటున్నారు. ఇటు కర్నాటక నుంచి చింతామణి, శ్రీనివాసపురం మీదుగా చీకలబైలు గుట్టల ప్రాంతాల్లోకి వాహనాల్లో వచ్చి పేకాట స్థావరాలకు చేరుకొంటున్నారు. మరి కొందరు గౌనిపల్లె, పిటిఎం, బి.కొత్తకోట మీదుగా కూడా చేరుకోవడం జరుగు తోంది. అక్కడక్కడ సిద్దంగా ఉంచిన వివిధ బైకులపై జూదం జరగే స్థావరాలకు చేరిపోతూ వారి పనులను చక్కగా జరుపుకొంటున్నారు. జూదగాళ్ళకు అటవీ ప్రాంతమే కాకుండా చెరువులు, కుంటల్లో చల్లని ప్రదేశాలు కనపడితే ఎక్కడి పడితే అక్కడే స్థావరాలను ఏర్పాటుచేసుకొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అనుమానం రాకుండా బొప్పాయి, అరటి, వ్యాపారస్తులమని చెప్తున్నారు. పేకాట రాయళ్ళకు సహకరించే వారికి రోజుకు రూ.500లు కూలి, మందు, భోజనం ఇస్తున్నట్లు విశ్వస నీయ సమాచారం. చీకలుబైలు కర్నాటక బార్డర్ కావడంతో అక్కడ అధికంగా ఇలాంటి జూదస్థావరాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నట్లు సమాచారం. కొండ ప్రాంతం, అటవీప్రాంతాల్లో, మామిడి తోపుల్లో ఈ జూదం జోరుగా జరుగు తున్నట్లు సమాచారం. మండల సరిహద్దుల్లోని కొండ ప్రాంతాలు, తోపులు లాంటి ప్రాంతాల్లో జూదమాడుతున్న స్థావరాలకు మంచినీళ్ళతోపాటు మద్యం, భోజనం అందిపోతున్నాయి. చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతున్న పేటకా స్థావరనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

## సీపీఐ నాయకుల అరెస్టు దారుణం

జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కొండాపురం రైల్వేస్టేషన్‌లో అన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపాలని 75 గంటలు దీక్ష చేస్తున్న సీపీఐ నాయకులను అర్ధ రాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేసి తహసిల్దారు తిరుపతయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో దేశవ్యాప్తం గా నిలిచినటువంటి రైళ్లలో భాగంగా కొండాపురంలో కూడా అన్ని రైలు నిలిపి వేయడం జరిగింది. అయితే దేశవ్యాప్తంగా రైల్లు తిరుగుతున్నా కొండాపురంలో రైళ్ల నిలపకపోవడం వలన అక్కడ ఉన్న అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. బ్రిటీష్ కాలం నుంచి అత్యంత ప్రాధాన్యత కలిగి కొండాపురం రైల్వేస్టేషన్‌లో రైలు నిలబడించకపోవడం చాలా దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైల్వే అధికారులు కొండాపురంలో రైల్లు ఆపే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాబాషా, ఖాదర్, ప్రభాకర్, దస్తగిరి బాషా పాల్గొన్నారు.

## 2వ రోజుకు డిపో ఉద్యోగుల నిరసన

జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ఎన్ఎంయూఏ కడప జోనల్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం 2వ రోజు జమ్మలమడుగు డిపో ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జిలు ధరించి గేట్ మీటింగ్ నిర్వహించారు. కడప జోన్ వ్యాప్తంగా ఉన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని మైదుకూరు డిపో కార్యదర్శి సుబ్బరాయుడు అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని కోరారు. కడప రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమానికి కడప రీజనల్ కమిటీ మెంబర్ పి.శ్రీనివాసులు, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎం వలీ, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## కమలాపురంలో కొడాలి నాని శవయాత్ర

కమలాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సాయి నాథ్ శర్మ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొడాలి నాని శవయాత్ర చేసి స్మశానంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మాజీ మంత్రి తనయుడు నారా లోకేష్‌పై మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శవ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్‌శర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీపై దాడి చేయలేని కొందరు మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తానని ప్రకటనచేయడంతో ఎలాగైనా మంత్రి పదవి దక్కించుకోవాలనే దురాశతో కొడాలి మదమెక్కిన ఆంబోతులాగా మా నాయకుడు చంద్రబాబునాయుదు కుటుంబ సభ్యులపై రంకెలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలాగే కొనసాగితే రాష్ట్రంలో తెదేపా ప్రధాన కార్యాలయానికి కొడాలి నాని తల వేలాడదీస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్కే వ్యాలీ పీఎస్ కానిస్టేబుల్ జి.వెంకట శివ(పీసీ 2860) కుటుంబానికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ. 2.75 లక్షలు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఇందులో పోలీసు వితరణ నిధి నుంచి రూ.2లోలు, రూ.50వేలు విడో ఫండ్, వేల ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ.25వేలు మొత్తాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు లింగాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట శివ ఇటీవల మరణించారు. వెంకట శివ సతీమణి లక్ష్మీప్రసన్నకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)తుషార్ డూడి, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో జ్యోతి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## అసమర్థ రాజకీయ నాయకుడు కొడాలి నాని

### - టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయరెడ్డి

సుండుపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



అసమర్థ రాజకీయ నాయకుడు కొడాలి నాని అని రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయరెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా మాజీ మంత్రిగా, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి నోటికొచ్చినట్లు మాట్లాడడం నీతిమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు మాజీ మంత్రి నారా లోకేష్‌తో పాటు వారి కుటుంబంపైన నోటికొచ్చినట్లు మాట్లాడడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన బుద్ధి చెబుతారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకు నోటికొచ్చినట్లు మాట్లాడడం సబబు కాదని ఆయన తీవ్రంగా ఖండించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారని మరిచిపోయారా అని ప్రశ్నించారు.

## ప్రజా సంక్షేమానికి పాటుపడితే పోరాటాలు ఆపేస్తాం : టీడీపీ

కమలాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రజాక్షేమం కోసం పాటుపడితే మేము పోరాటాలు ఆపేస్తామని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధా అంకిరెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని నాయకులు కేవలం కాసులు దండుకునేందుకు కమీషన్ల కోసం మాత్రమే పని చేస్తున్నారే తప్ప ప్రజాహితమైన పనులు చేపట్టడం లేదు. ప్రజల కోసం పుత్తా ముందుకు వచ్చి సొంత నిధులతో ప్రజా అవసరాలను తీరుస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే ఒక వైపు మెచ్చుకుంటూనే మరోవైపు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర్ యాదవ్, నారాయణ యాదవ్, సీతారామయ్య, మల్లేష్ రాహుల్ పాల్గొన్నారు.

## ఒక్క రోజు సమయంతో నోటిఫికేషనా..

### - ఐసీడీఎస్ పీడీ రాణి సమాధానం చెప్పాలి: పిడిఎస్‌యు

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



వైఎస్ఆర్ జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు 22, సహాయకులు 128, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు 3 ఖాళీలు ఉద్యోగాలు భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఐసీడీఎస్ అధికారులు ఒక్క రోజులోనే నిరుద్యోగ మహిళా అభ్యర్థులు తమకు సంబంధించిన దరఖాస్తులు జత చేసి ఎలా పంపుతారని కనీసం వారం రోజులు గడువు ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీ జిల్లా అధికారిని రాని నిరుద్యోగ మహిళలకు సమాధానం చెప్పాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్ర బాబు డిమాండ్ చేశారు. నగరంలోని బాలాజీనగర్‌లో ఉన్న పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ ఒక రోజు వ్యవధిలోనే దరఖాస్తు చేయడం కష్టమని గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకుడు నవీన్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం చేయండి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ. సత్తార్, పీసీసీ మెంబర్ చీకటి చార్లెస్‌లు మాట్లాడుతూ బీజేపీ దేశాన్ని కులాల పేరిట, జాతుల పేరిట ప్రాంతాల పేరిట, మతాల పేరిట దేశాన్ని దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబానీ లాంటి వారికి అమ్మేస్తోందని తమ వారి కోసం లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తోందన్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను రెండింతలు, మూడింతలుగా పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితాలను దుర్భరం చేస్తోందని ఇవన్నీ మారాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. ఆయన చేస్తున్న భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి డీసీసీ జనరల్ సెక్రటరీ అయ్య వారయ్య, ఎన్ఎస్‌యై జిల్లా అధ్యక్షులు మామిళ్లబాబు, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు ఆసిఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ఓటు నమోదు కార్యక్రమం

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కడప నగరంలోని గాయత్రి కళాశాల వద్ద పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓటరు నమోదు శిబిరంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. కార్యక్రమ నిర్వాహకులు ఎంపీ సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అనేక మంది డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఓటును నమోదు చేసుకోవడానికి శిబిరం వద్దకు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళవారం రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని తన ఓటును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింలాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్లమెంటు కార్యదర్శి కొమ్మలపాటి సురేష్, పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుర్రప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, కొమ్మలపాటి సుబ్బ రాయుడు, శ్రీనివాసులు, విశ్వనాథ్, అంజి, వెంకటేష్ పాల్గొన్నారు.

## పెళ్లికానుక అందరికీ వర్తించాలి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



నాడు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన వాగ్దానాన్ని అధి కారంలోకి వస్తే పెళ్లికానుకను రెట్టింపు చేసి ఇస్తానన్న మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని అధికారం చేపట్టినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న పెళ్లి కానుకను అందరికీ చెల్లించాలని రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీం అన్నారు. ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను అన్న సీఎం పెళ్లికానుక విషయంలో మూడు సంవత్సరాల పాటు పేదల పెళ్లి కానుకను విస్మరించడం, మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటి కైనా ఇచ్చిన మాట ప్రకారం అందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రైల్వే కొండాపురంలో అన్ని రైళ్లు ఆపాలి: కాంగ్రెస్

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



రైల్వే కొండాపురంలో గతంలో లాగా అన్ని రైళ్లను ఆపాలని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మంగళవారం కడప రైల్వేస్టేషన్ మేనేజర్ డీఎన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా రాక ముందు దాదాపు 80% రైళ్లు కొండాపురంలో ఆగేవని, తద్వారా ఆ ప్రాంత ప్రజలందరికీ ప్రయాణం అనుకూలంగా ఉండేదని అయితే కరోనాతో రైళ్లు అన్నీ రద్దు చేశారు. ప్రస్తుతం పరిస్థితి మెరుగైనందున అన్ని రైళ్లను రైల్వే కొండాపురంలో ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎన్ రెడ్డి మాట్లాడుతూ సమాచారాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, జిల్లా బీసీ ఛైర్మన్ నూకల చిన్న కుళాయప్ప, బీసీ నగర అధ్యక్షుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

## శ్రీహరి కోటను విజిట్ చేసిన హ్యూమన్ రైట్స్

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :



హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో శ్రీహరి కోటను బద్వేలు వారు సందర్శించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కాసేటి బాల నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీహరి కోట రాకెట్ ప్రయోగాలు, పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీహరి కోటకు రావడం తమ అదృష్టం అని, ఇక్కడికి రావడం వల్ల ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోగలిగామన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీహరి కోట అవకాశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరం అన్నారు. తద్వారా విద్యార్థులు, చిన్నారులు ఇక్కడి విషయాలపై అవగాహన కల్పించి వారి ప్రతిభను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ముందుండాలన్నారు. శ్రీహరి కోటను సందర్శించిన వారిలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కడప జిల్లా ఛైర్మెన్ ఆవుల కార్తీక్, ప్రెసిడెంట్ సుమన్ బాబు, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ నాగార్జున, ప్రవీణ్, సుబ్బరామయ్య, సెక్రటరి కొంకల సునీల్, సంజీవ్, హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువ ఆక్రమణ

**సర్వే చేసిన అధికారులు : చర్యలకు రంగం సిద్ధం**

**బద్వేలు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె పొలం సర్వే నెంబర్ 626 సురే ంద్ర నగర్‌లో డ్రైనేజీ కాలువను ఆక్రమించారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు నిర్మాణాన్ని నిలిపివేయించి అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం మండల సర్వేయర్ ఆ ప్రాంతానికి వచ్చి సర్వే చేశారు. డ్రైనేజీ కాలువను ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు స్పష్టంగా కనపడుతుందని, అయితే చుట్టుపక్కల వారు కూడా కొద్దిగా ఆక్రమణలు చేయడం వలన డ్రైనేజీ కాలువ విస్తీర్ణం తగ్గిపోయిందని సర్వేయరు తేల్చి చెప్పారు. భవిష్యత్తులో డ్రైనేజీ కాలువ లేకపోతే నిర్మాణాలు చేపట్టి కూడా ఫలితం ఉండదని, మురికి నీరంతా రోడ్డుపైకి వస్తుందని, దీని కోసమే వార్డు ప్రజలంతా అక్రమంగా నిర్మిస్తున్న అతడిని అడ్డుకోవడం జరిగిందని పలువురు తెలిపారు. అనేక పర్యాయాలు సర్వే చేసినప్పటికీ అవతల నిర్మాణం చేపట్టే వ్యక్తి మొండిగా ముందుకెళ్తుండడంతో మంగళవారం మండల సర్వేయర్ అడ్డుకట్ట వేశారు. సర్వే పూర్తి చేశామని, ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చిన తరువాత నిర్మాణాలు చేపట్టాలని, అంత వరకూ నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరించారు. 2 అడుగులు పైగా డ్రైనేజీ కాలువ ఆక్రమించి, నిర్మించినట్లు అధికారులు సూచనప్రాయంగా తేల్చారు. దీంతో ప్రజలు కూడా సంతృప్తి చెందడమేగాక 2 అడుగులు కట్టిన నిర్మాణాన్ని తొలగించివేయాలని సర్వేయరుకు విన్నవించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని సర్వేయరు తెలిపారు.

# నిర్దేశించిన సమయంలో హౌసింగ్ పనులు పూర్తిచేయాలి

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



నిర్దేశించిన సమయంలోగా హౌసింగ్ పనులు పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లుతో కలిసి జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు హౌసింగ్ కాలనీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాన్నారు. నిర్మాణాల్లో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు వి.వి.నరసింహారెడ్డి, తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ డీఈ గుర్రప్పయాదవ్, హౌసింగ్, మున్సిపల్ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలపట్ల అవగాహన కలిగి ఉండాలి

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



బ్యాంకు సేవల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సింహాద్రిపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు ఎల్.పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పైడిపాలెంలో మంగళవారం బ్యాంకు సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకులో చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ పేమెంట్స్, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, తదితర వాటి గురించి వివరించారు.

# హనుమంతునికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసివున్న శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు మంత్రోచ్ఛరణల మధ్య ఆంజనేయ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, ఆకుపూజ, సింధూరం అర్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అభిషేకంలో ప్రత్యేక ఉభయదాతలుగా సరాబు పెంచలయ్య, సతీమణి లక్ష్మీదేవి, ఎస్‌విఆర్ సెల్ పాయింట్ అధినేత కనమర్లపూటి మస్తాన్ రాజా, సతీమణి వసంత లక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు వెంకట రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కారు - ద్విచక్ర వాహనం ఢీ

**- ఇరువురికి తీవ్ర గాయాలు**

**చిన్నమండెం, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



మండలంలోని రాయచోటి - మదనపల్లె ప్రధాన రహదారిలో తూర్పుపల్లె సమీపంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మాధవరంకు చెందిన నూర్ మహమ్మద్, అక్రమ్, ద్విచక్రవాహనంలో చిన్నమండెంకు వస్తుండగా అదే సమయంలో రాయచోటి వైపు వెళ్తున్న ఎపి29 ఎపి9137 నంబర్ గల కారు వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో నూర్ మహమ్మద్‌కు పాదం విరిగి కొద్దిగా దూరంలో ఎగిరి పడింది. అక్రమ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 ద్వారా రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడి నుండి నూర్ మహమ్మద్‌ను వేలూరికి, అక్రమంను కడపకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ః రామాంజనేయుడు తెలిపారు.

# నాడు నేడు నిధులను సక్రమంగా వినియోగించాలి

**నందలూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాడు నేడు రెండో విడత కార్యక్రమంలో నందలూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ పాఠశాల ఎంపిక కావడం తెలిసిన విషయమే అందులో భాగంగా నందలూరు మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి విచ్చేసి అక్కడ జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూల్సు తీసుకొచ్చే విధంగా నాడు నేడు ద్వారా ప్రతి సంవత్సరం కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వాటిని పున:నిర్మాణం కోసం నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. నందలూరు మండలంలో నాడు నేడు కింద కొన్ని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. వాటిలో ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల, కళాశాల అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, మేజర్, మైనర్ రిపేర్‌లకు సంబంధించి నిధులు విడుదల అయ్యాయన్నారు. ఈ నిర్మాణం గురించి ఎఇ రామ్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్‌లు ప్రసన్న కుమార్, ఆంజనేయులుతో దీనిపై క్లుప్తంగా సమాచారం తీసుకొన్నారు. నందలూరు ఉర్దూ స్కూల్ నాడు నేడు కింద ఎంపిక కావడానికి ముఖ్య కారకులైన రాజంపేట ఎమ్మెల్యే మేడాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ అంజాద్‌అలీ, స్కూలు కమిటి ఛైర్‌పర్సన్ అశోక్‌నిషా, తల్లిదండ్రుల కమిటి మెంబరు ఇంతియాజ్, వైసిపి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్సన్ సభ్యులు కలిముల్లాఖాన్, ఎల్లంరాజు పల్లెసుబ్బారెడ్డి, ఆడపూరు భాస్కర్‌రెడ్డి, ఆరిఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు తలుపుతట్టి ప్రజలకు అందిస్తున్నారని, ఇది వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఘనత అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా రాష్ట్రంలో జగనన్న సారథ్యంలో సంక్షేమ రాజ్యం అమలవుతోందన్నారు. పులివెందులలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

# భవన నిర్మాణ కార్మికుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కృషి అభినందనీయం

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని పార్నపల్లెరోడ్డులో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయం వద్ద మంగళవారం ముఖ్యమంత్రి జగన్ ప్రకటించిన కల్యాణమస్తు పథకాన్ని స్వాగతిస్తూ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జై జగన్.. జై జగన్.. అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పాతబస్టాండు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు వీరయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు వీరారెడ్డి, పద్మనాభెడ్డి, సిద్దయ్య, రవి, మస్తాన్, సంపత్, నగరిగుట్ట బాష, కౌన్సిలరు మహేశ్వర్‌రెడ్డి, గుల్జార్‌బేగం, వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకుడు వెంకటనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



నీట్, జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో వేంపల్లె శ్రీచైతన్య పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. నీట్ పరీక్షల్లో వేంపల్లెకు చెందిన పోరెడ్డి మమత క్యాటగిరి వైజ్ 370వ ర్యాంకు సాధించింది. అలాగే బృహదీశ్వర్‌రెడ్డి జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ఓపన్ క్యాటగిరిలో 82వ ర్యాంకు సాధించారు. ఈ ఇద్దరు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా షీల్డులు అందించి సత్కరించారు.

# ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పి. మదన్‌మోహన్ రెడ్డి

**వీరబల్లి, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, రాయచోటి అర్చన విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. మదన్‌మోహన్‌రెడ్డి వీరబల్లి మండలంలో పర్యటించారు. వీరబల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పశ్చిమ రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంపై చర్చించారు. అలాగే వీఆర్డీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసిన ఉపాధ్యాయ ఎమెల్సీగా పోటీ చేస్తున్న తనకు మీరందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# చిన్నమండెం ఎంపిడివోగా దివ్య బాధ్యతలు

**చిన్నమండెం, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



చిన్నమండెం మండల ఎంపిడివోగా ఎం. దివ్య మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న బాలమునెయ్య పదోన్నతిపై కడపకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గ్రూప్ పరీక్షలలో సెలెక్ట్ అయిన దివ్య మొదటిసరిగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

# చెరువు కట్ట రాళ్లను తొలచిన అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తాం

**చిట్వేలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



ఎల్లమరాజుచెరువు కట్ట రాళ్లు కొందరు దొంగలించి తీసుకెళుతున్న నేపథ్యంలో అలాంటివారిపై కఠినంగా వ్యవహరిస్తామని జలవనరులశాఖ డిఇ చెంగల్‌రాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన చెరువును సందర్శించి అక్రమంగా రాళ్లను తొలగించే ప్రాంతాన్ని పరిశీలించారు. పలువురు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించామని అన్నారు. చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు కలిసి చెరువు రాళ్ల అక్రమ మార్కులపై చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక నిఘా పెట్టాలని ఆయన ఫిర్యాదు చేశారు. త్వరితగతిన రాళ్లను తొలగించినచోట మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

# జగన్ అవినీతి పాలనకు అవార్డు ఇవ్వచ్చు

**- ధ్వజమెత్తిన రమేష్‌రెడ్డి**

**రాయచోటి టౌన్, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి పాలనకు అవార్డు ఇవ్వొచ్చని రాయచోటి టిడిపి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక రాయచోటి టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకే కొడాలి నాని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై, వారి కుటుంబంపై అసభ్యకరంగా మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి నామరూపాలు ఉండవన్నారు. వచ్చే ఎన్నికల్లో గుడివాడలో కొడాలి నాని కార్పొరేటర్‌గా గెలిచే అవకాశం లేదన్నారు. వైసిపి పాలనలో ఇసుక మాఫీయా, ఎర్రచందనం, క్రికెట్ బెట్టింగ్, భూక బ్జా, లిక్కర్ వంటివి అవినీతి నాయకులను పెంచి పోషిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వానికి జగన్ మోహన్‌రెడ్డి పార్టీకి ప్రజలు సమాధి కట్టే రోజులు అతి తొందరలో ఉన్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో గాజుల ఖాదర్‌బాషా, సత్యరెడ్డి, నరసింహారెడ్డి, అజంతుల్లా, సిద్దక వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# 5 మంది జూదర్లు అరెస్ట్ - రూ.6500 స్వాధీనం

**చిన్నమండెం, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**

మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లె సమీపంలో మంగళవారం పాలకేంద్రం వెనుకవైపు పొలాలలో జూదం జరుగుచున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ రామాంజనేయుడు సిబ్బందితో దాడి చేసి 5 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 6500 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.

# జగన్ ప్రభుత్వం విద్యార్థులకు శాపం

**రమేష్‌కుమార్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబులు**

**రాయచోటి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు శాపంగా మారిందని తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి, టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం రాజంపేట పార్లమెంట్ ఆధ్వర్యంలో రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆగ్రహ దీక్ష నిర్వహించారు. పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈదీక్షలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, నియోజకవర్గ నాయకులు దీక్షలో పాల్గొన్నారు టిడిపి రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ రమేష్ రెడ్డి ,టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీనత విద్యార్థులను చదువులు దూరం చేసే ప్రయత్నం చేస్తా ఉన్నారన్నారు 77 తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారన్నారు. వెంటనే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 117 జీవో తీసుకొచ్చి పాఠశాలలు విలీనం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు చదువు దూరం చేస్తా ఉన్నారన్నారు. పాఠశాల విద్యార్థులకు పెండింగ్లో ఉన్న పార్టీ పుస్తకాలను వెంటనే విడుదల చేయాలన్నారు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు లేని పక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలో ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం సాయంత్రం దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష చేసిన వారిని రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ రమేష్ రెడ్డి విరమణ చేశారు ప్రసాద్ బాబు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చంద్రబాబు నాయుడు, భానుప్రకాష్ యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కటారు శివ, పార్లమెంట్ అధికారం ప్రతినిధి సాయి ప్రతాప్, రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు దేవేంద్ర ప్రసాద్, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు కాలవగడ్డ మునీంద్ర, పీలేరు నియోజవర్గ అధ్యక్షులు ఎన్టీఆర్ నషీఫ్, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి సాయి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న 22 పంచాయతీల్లోనూ ఉన్న భూ సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దారు పీర్‌మున్నీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో సర్వేయర్ల కొరత ఉన్నందున కొంత భూ సమస్యలున్నాయని, రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత వీఆర్వోలు, ఆర్ఐల ద్వారా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా భూమి కొలతల విషయంలో కొన్ని అడ్డంకులు ఉన్నా సర్వేయర్ల ద్వారా యుద్ధ ప్రాతిపదికన భూమి కొలతలను కొలిపించి రైతులకు చెందిన భూ సమస్యలు పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఏవైనా పెద్ద సమస్యలు వచ్చినప్పుడు పై అధికారుల ఆదేశాల మేరకు సమస్యలు పరిశీలిస్తామన్నారు. ఈ పాస్ పుస్తకం, ముటేషన్, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు.

# జగనన్న వసతి గృహాలను వేగవంతం చేయాలి

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న వసతి గృహాల నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో విజయారావు సూచించారు. గ్రామాల్లో అధికారులు పర్యటించి ఎక్కడా సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుధ్యం, విద్య, వైద్య, ఆరోగ్యం పట్ల సంబంధిత అధికారులు శాఖాపరమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి అధికారి ఆయా గ్రామ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# కత్తితో దాడి వ్యక్తికి గాయాలు

**సంబేపల్లి, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దేవపట్ల గ్రామం అసంజివాండ్లపల్లికి చెందిన నాగూర్ పీరయ్యపై అదే గ్రామానికి చెందిన నాగూర్ హుస్సేనయ్య, షర్మిల, చెన్నయ్య, ఫాతిమా, అమీర్‌వలిలు కత్తితో దాడి చేయడంతో తలకు గాయాలైనట్లు బాధితుడు తెలిపారు. పీరయ్య ఇంటి వద్ద వారిలో మలమూత్రాలు వేసి అశుభ్రం చేయడంతో ప్రశ్నించిన పీరయ్యపై కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. మా మధ్య భూతగాదాలు ఉండడంతో మనస్సులో పెట్టుకొని తనను హతమార్చాలనే ఉద్దేశ్యంతో తనపై కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. గాయపడ్డ వ్యక్తిని రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తలకు గాయం కావడంతో వైద్యులు ఐదు కుట్లు వేసినట్లు తెలిపారు. నాకు నాగూర్ హుస్సేనయ్యతో ప్రాణహాని ఉందని తెలిపారు. రాయచోటి ఆసుపత్రి వద్ద నీ అంతు చూస్తానని బెదిరించినట్టు తెలిపాడు. నాకు నాగూర్ హుసేనయ్యతో ప్రాణహాని ఉందని తెలిపారు. పోలీసులు హుస్సేనయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు. ఈ విషయంపై ఎస్ఐని వివరణ కోరగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

**రాయచోటి రూరల్, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళవారం హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిషేధిత గుట్కా, మద్యం, నాటు సారా తయారీ, విక్రయాలు, జూదం, కోడి పందాలు, ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ, ఎస్.ఈ.బీ శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నాటు సారా తయారీ, విక్రయాలు, ఎర్రచందనం అక్రమ రవాణా తదితర వాటిని నిరోధించేందుకు ప్రభుత్వం 14500 అనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న, తవ్వుతున్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్ లు, స్టాక్ పాయింట్ల ద్వారానే ఇసుకను తరలించాలని సూచించారు. అలా కాకుండా ఎవరైనా తీసుకున్న క్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను, విక్రయాలను నిర్వహించేందుకు జయప్రకాష్ పవర్ వెంచర్ లిమిటెడ్ వారు టెండర్ల ద్వారా అనుమతి పొందారన్నారు. జెపివిఎల్ నుండి అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కెఎస్ఆర్ఎం కళాశాలలో చిత్ర బృందం సందడి

**కడప, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలోని కళాశాల కల్చరల్ విభాగం వారి ఆధ్వర్యంలో కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో చిత్ర బృందం సినీ తారలు ఈరోజు మంగళవారం నాడు సందడి చేశారు అని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర హీరో సుధాకర మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 16న విడుదలయ్యే ఈ సినిమా కథ ఇంటర్వెలకు ముందుగా సినిమా క్లైమాక్స్ గెస్ చేసి పంపిన వారికి 25 వేల రూపాయలు నగదు బహుమానం అందజేస్తామని తెలిపారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) సినిమా ట్రయల్ వీడియోనూ లాంఛనంగా ప్రారంభించి ప్రతి ఒక్కరూ సినిమా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చిత్రం నిర్మాత శ్రీనివాసులు, ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, వివిధ విభాగాధిపతులు, కళాశాల కల్చర్ల కమిటీ సమన్వయకర్త వీరశంకర్ అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన చిన్నచౌకు పోలీసులు

**- బాల నేరస్థుడు అరెస్ట్**

**- రూ.7.60లక్షలు విలువ చేసే బంగారు నగలు స్వాధీనం**

**- విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి**

**కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు (ఇన్‌సెట్‌లో)

నగరంలోని చిన్నచౌకు పరిధిలోని దేవుని కడపలో నివాసం ఉంటున్న ఆవుల శ్రీనివాసులు అనే ఆర్ఎంపీ వైద్యుడి ఇంట్లో జరిగిన చోరీ కేసులో చిన్నచౌకు పోలీసులు ఛేదించారు. ఈ చోరీకి పాల్పడిన మాసాపేటకు చెందిన ఓ బాలనేరస్థుడిని అరెస్టు చేసి అతని నుంచి రూ.7.60లక్షలు విలువ చేసే బంగారు 152 గ్రాముల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి దొంగతనం సంబంధించిన వివరాలు తెలిపారు. దేవుని కడపకు చెందిన ఆవుల శ్రీనివాసులు వృత్తి రిత్యా ఆర్ఎంపీ వైద్యుడు. ఇతని 2వ కుమారుడు ఆవుల రూపేష్‌కుమార్‌కు మాసాపేటకు చెందిన బాల నేరస్థుడితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కారణంగా బాల నేరస్థుడు ఆవుల శ్రీనివాస్ ఇంటికి అప్పుడప్పుడు వస్తూ వెళ్తుండేవాడు. శ్రీనివాసులు ఇంట్లో ఉన్న బీరువాకు తాళాలు ఉంచిన విషయాన్ని బాల నేరస్థుడు గమనించి ఎలాగైనా చోరీ చేయాలనే ఉద్దేశంతో ఓ నిర్ణయానికి రావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 6వ తేదీ శ్రీనివాసులు కుమారుడు రూపేష్‌కుమార్ ఈ బాల నేరస్థుడిని తన ఇంట్లో తల్లిదండ్రులు ఎవరూ లేరని తిరుమల దర్శనానికి వెళ్లారని మా ఇంటికి వస్తే ఇరువురం పార్టీ చేసుకుందామని తెలపడంతో ఈ నేరస్థుడు 6వ తేదీ ఆవుల శ్రీనివాస్ ఇంటికి వెళ్లాడు. అయితే ఆ సమయంలో ఈ బాల నేరస్థుడు రూపేష్‌కుమార్‌ను బయటకు వెళ్లి బిర్యాని తీసుకురా అని చెప్పి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగలించినట్లు బాధితుడు ఆవుల శ్రీనివాస్ చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా తన పర్యవేక్షణలో చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, రోషన్‌కు రాబడిన సమాచారం మేరకు 12వ తేదీ సాయంత్రం కడప - తాడిపత్రి బైపాస్ రోడ్డులోని చలమారెడ్డి క్రాస్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి చోరీ చేసిన బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిఎపారు. చోరీ చేసిన కొద్ది సమయంలోనే ముద్దాయిని అరెస్టు చేయడంలో కృషి చేసిన చిన్నచౌకు సీఐ, ఎస్సైలు, సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు. వీరికి రివార్డుల విషయమై ఎస్పీ అన్బురాజన్‌కు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించిన రెవెన్యూ అధికారులు

**- ప్రభాతవార్తకు స్పందన**

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీలో హౌసింగ్ బోర్డు స్థలంలో అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టారని, ఈ విషయం ఈనెల 11న వార్త దినపత్రికలో ప్రచురితమైంది. దీనిపై బద్వేల్ ఆర్డీవో ఆకుల వెంకటరమణ స్పందించి పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పంచాయతీలోని 1008/2సి3లో అనేక వ్యక్తి హౌసింగ్ బోర్డు స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న రూమ్‌ను ఆర్డీవో ఆదేశాల మేరకు పోరుమామిళ్ళ రెవెన్యూ సిబ్బంది జెసిబితో కూల్చివేశారు. అదే విధంగా ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# పేద రైతులకు ఆపన్న హస్తం

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం రాళ్ల చెరువుపల్లె పంచాయతీలోని ఎస్సీ పేద రైతులకు అరటి పిలకలు, పండ్ల తోటలు ఇవ్వడం వారిని ఆర్థికంగా అబివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆపన్న హస్తం కల్పిస్తున్న ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా పరిశోధనా స్థానం డా.వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం (తిరుపతి)వారు అన్ని విధాలా రైతులకు పండ్ల తోటలు పెంపకానికి ఎరువులు, మొక్కలను ఇవ్వడంతో పాటు అన్ని విదాలా వారికి తోడ్పాటు నందిస్తూ పేద రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని డా.ఎల్.ముకుంద లక్ష్మీ అన్నారు. జాతీయ పరిశోధనా కేంద్రం ప్రధాన మంత్రి ప్రభుత్వం పేదలకు అనేక పథకాలు ప్రవేశపెడుతూ నేటికీ దళిత రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. మంగళవారం తిరుపతి శాస్త్రవేత్తలు గ్రామానికి వచ్చి పండ్ల తోటలను పరిశీలించారు. ఒక గెల అరటి, 30 నుంచి 35 కేజీలు రావడం జరిగిందని, 10 నుంచి 12 హస్తాలు రావడం, 180 నుంచి 195 వరకు గెలలు వచ్చాయని వారు తెలిపారు. రైతులు అన్ని విధాలా పండ్ల తోటల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ పథకాలు వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని పథకాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాసులురెడ్డి, రాజశేఖర్, రైతులు శ్రీనివాసులు, మణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనారిటీల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

**- వైసీపీ మైనారిటీ యువ నాయకులు ఉమ్మర్**

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో ముస్లీం మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ మైనారిటీ యువ నాయకులు షేక్ ఉమ్మర్ అన్నారు. మంగళవారం వార్త విలేకరితో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజా సంకల్ప యాత్రలో ముస్లీం మైనారిటీలకు ఇచ్చిన హామీలలో అనతి కాలంలోనే అన్నీ అమలుచేసి ముస్లీం మైనారిటీల మన్ననలు పొందారన్నారు. ముఖ్యంగా మైనారిటీలలో పేద కుటుంబాల వారు వివాహాలు చేసుకోవాలంటే కొంత మంది ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి పేదలను గుర్తించి వారు వివాహాలు జరుపుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ను ఏర్పాటు చేసి మైనారిటీల వారు వివాహాలు జరుపుకునేందుకు లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి సహాయం అందించడం సంతోషకరమన్నారు. అలాగే మసీదుల అభివృద్ధికి కృషి చేస్తూ వైసీపీ పార్టీలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేరే విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా తెల్లవారే లోపు ఇంటి వద్దకు వాలంటీర్ల ద్వారా పింఛన్లు కూడా అందజేసిన ఘనత వైఎస్సార్ సీపీ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.